E-KABURU E-PAPER

# ఈ-కబురు

ఎల్లప్పుడూ విశ్వసనీయ సమాచారం

@ekaburu.com

(తేదీ) 13-07-2025 (వారం) ఆదివారం హైదరాబాద్ పేజీలు–6 e-kaburu.com




భూమికి తిరిగొచ్చాక వారం పాటు.. వైద్యుల పర్యవేక్షణలోనే శుభాంశు » 3లో

'అనతికాలంలో ధనవంతుడు అవ్వడమెలా?'.. చాట్‌జీపీటీ అదిరిపోయే రిప్లయ్! » 4లో

విదేశీ పర్యటన అంటే విహార యాత్ర కాదు.. » 6లో



అనసూయ డబ్బులు కొట్టేశారు.. కానీ » 5లో



రేపు 3.58 లక్షల కొత్త కార్డుల జారీ » 3లో



## న్యాయవాద వృత్తిలో నైపుణ్యం, సృజనకే ప్రాధాన్యం



- » న్యాయవాద వృత్తిలో నైపుణ్యం, సృజనకే ప్రాధాన్యం
- » స్నేహితులు, కుటుంబం, పుస్తకాలు, అభిరుచులు, ఆరోగ్యం, ఊహ..
- » జీవితంలో వీటికి ఎప్పుడూ ప్రాధాన్యం ఇవ్వాలి
- » నల్సార్ స్నాతకోత్సవంలో సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్
- » పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి, జస్టిస్ శ్రీనరసింహ, జస్టిస్ సుజోయ్‌పాల్

ఈ కబురు, హైదరాబాద్: న్యాయవాద వృత్తిలో నైపుణ్యంతోపాటు సృజనాత్మకత అవసరమని, అవి పాటించినవారే ఉన్నత శిఖరాలకు చేరుకోగలుగుతారని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ అన్నారు. వర్ణ వివక్ష, సామాజిక వివక్షపై పోరాడిన న్యాయవాదుల వారసత్వాన్ని అందిపుచ్చుకోవాలని యువ న్యాయవాదులకు పిలుపునిచ్చారు. న్యాయవాద వృత్తిలో అడ్డంకులుంటాయని, వాటిని అధిగమించి ముందుకు సాగాలని సూచించారు.

తరువాయి 2లో

## 16వ రోజ్‌గార్ మేళా.. 51వేల మందికి నియామక పత్రాలు అందజేసిన ప్రధాని మోడీ



ఈ కబురు: భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 16 వ రోజ్‌గార్ మేళాలో భాగంగా ఈ రోజు ఉదయం 11 గంటలకు 51,000 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం, వివిధ సంస్థల ఉద్యోగాలకు జరిగిన పోటీ పరీక్షల్లో ఉద్యోగం సాధించిన వారికి ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా 47 ప్రదేశాల్లో నిర్వహించబడింది. ఈ నియామకాలు రైల్వే, హోం వ్యవహారాల, తపాలా, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, ఆర్థిక సేవలు, కార్మిక & ఉపాధి మంత్రిత్వ శాఖలతో సహా వివిధ విభాగాల్లో జరిగాయి.

తరువాయి 3లో

## ఏపీ నగరాలకు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు.. స్పందించిన సీఎం చంద్రబాబు



**ఈ కబురు అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, రాజమహేంద్రవరం, విజయవాడ, తిరుపతి, గుంటూరు నగరాలకు కేంద్ర ప్రభుత్వం వివిధ కేటగిరీల్లో స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులను ప్రకటించిన విషయం తెలిసిందే.**

» 2లో

## కోనసీమ గోదావరి లంకల్లో వణుకు

**ఈ కబురు:గోదా వరి ఎగువన పెరుగుతున్న వరద ఉధృతికి దిగువున నదీపాయలు నిండుగా ప్రవహిస్తు న్నాయి. దీంతో కోనసీమలోని గోదావరి లంక గ్రామాల్లో వణుకు మొదలైంది. ధవళేశ్వరం బ్యారేజీ నుంచి దిగువకు 5,29,209 లక్షల క్యూసెక్కుల వరదనీరు సముద్రంలోకి వదు లుతున్నారు.**

- » పరుగో..పరుగు : బొబ్బర్లంక వద్ద వరద ఉధృతి
- » పెరుగుతున్న గోదావరి
- » సాగుతున్న పడవ ప్రయాణాలు
- » కోనసీమలో నిండుగా ప్రవహిస్తున్న నదీపాయలు
- » అధికారుల అప్రమత్తం



గోదా వరి ఎగువన పెరుగుతున్న వరద ఉధృతికి దిగువున నదీపాయలు నిండుగా ప్రవహిస్తు న్నాయి. దీంతో కోనసీమలోని గోదావరి లంక గ్రామాల్లో వణుకు మొదలైంది. ధవళేశ్వరం బ్యారేజీ నుంచి దిగువకు 5,29,209 లక్షల క్యూసెక్కుల వరదనీరు సముద్రంలోకి వదు లుతున్నారు. దీంతో కోనసీమ పరిధిలోని దిగువన ఉన్న గౌతమి, వృద్ధగౌతమి, వశిష్ఠ వైనతేయ గోదావరి నదీపాయలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. తరువాయి 2లో

## రష్యాకు 40శాతం ఆయుధాలు ఉత్తరకొరియా సరఫరా: ఉక్రెయిన్

**ఈ కబురు: ఉక్రెయిన్‌పై జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రష్యా కు ఉత్తరకొరియా మద్దతుగా ఉన్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. తమతో జరుగుతున్న యుద్ధంలో వాడే 40 శాతం ఆయుధాలు ఉత్తరకొరియా నుంచే రష్యాకు అందుతున్నాయని ఉక్రెయిన్ ఆరోపించింది.**

తరువాయి 2లో



## కాళేశ్వరం కూలిపోయిందని ఊరికే బద్నాం చేస్తున్నారు: హరీశ్‌రావు



**ఈ కబురు ,సిద్దిపేట: కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే కాళేశ్వరం నుంచి నీళ్లు ఆపుతున్నారని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు.**

» 3లో

## కవిత ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో ఆమెకైనా స్పష్టత ఉందా?: మహేశ్‌కుమార్‌గౌడ్



» 3లో

## 590 మంది వేదపండితులకు నిరుద్యోగ భృతి



- » ఎంతమంది ఉన్నారో నివేదిక కోరాం.. సర్వీసు రూల్స్ ప్రకారం బదిలీపై నిర్ణయం
- » ఆగస్టులో 1,014 దేవాలయాలకు పాలకవర్గాలు: దేవదాయ మంత్రి ఆనం
- » ఎంతమంది ఉన్నారో టీటీడీని నివేదిక కోరాం
- » తిరుమలలో వివిధ అంశాలపై సమన్వయ సమావేశం
- » 599 మంది వేద పండితులకు సంభావనపైనా చర్చ

ఈ కబురు,తిరుమల: టీటీడీలో అన్యమత ఉద్యోగులు ఉన్నది వాస్తవమేని దేవదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి అన్నారు. శనివారం తిరుమలలోని అన్నమయ్య భవనంలో టీటీడీ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించిన ఆయన అనంతరం మీడియాతో మాట్లాడారు. గతంలో టీటీడీ కాలేజీలు, స్కూళ్లు, పరిపాలన విభాగాల్లో హిందూయేతరులను ఉద్యోగులుగా నియమించారని చెప్పారు. వీరు ఎంతమంది ఉన్నారనే దానికి సంబంధించి పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని టీటీడీని కోరామని తెలిపారు. ఉద్యోగుల సర్వీస్ రూల్స్‌ను దృష్టిలో పెట్టుకుని, న్యాయపరమైన చిక్కులు ఏమైనా ఉంటాయా అనే విషయం క్షుణ్ణంగా తెలుసుకున్న తర్వాతే వారిని ఏ విభాగాలకు బదిలీ చేయాలో త్వరలోనే నిర్ణయిస్తామని చెప్పారు. టీటీడీ నుంచి దేవదాయ శాఖకు ఎంత సీజీఎఫ్ రావాలనే అంశంపై సమావేశంలో చర్చించామని, సీఎంతో మరోమారు చర్చించి నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.

తరువాయి 2లో



## మెక్సికో, ఈయూపై 30శాతం సుంకం.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన

ఈ కబురు: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మెక్సికో, యూరోపియన్ యూనియన్ పై 30 శాతం సుంకం విధించారు. ఆగస్టు 1 నుంచి ఈ టారిఫ్ అమల్లోకి రానున్నట్టు తెలిపారు. తన సోషల్ మీడియా ప్లాట్ ఫాం అయిన ట్రూత్ సోషల్‌లో శనివారం ప్రకటన చేశారు. మెక్సికో, ఈయూలకు పంపిన టారిఫ్ లేఖలను వెల్లడించారు. మెక్సికో అమెరికాలోకి అక్రమ వలసదారుల రవాణాను, ఫెంటానిల్ వంటి మాదకద్రవ్యాలను ఆపడంలో కొంతవరకు సహాయపడిందని తెలిపారు. కానీ ఉత్తర అమెరికా నార్కోట్రాఫికింగ్ ప్లే గ్రౌండ్‌గా'గా మారకుండా ఆపడంలో మెక్సికో విఫలమైందని అందుకే 30 శాతం సుంకం విధించాల్సిన అవసరం ఏర్పడిందని పేర్కొన్నారు.

తరువాయి2లో

మొదటి పేజీ తరువాయి

# కోనసీమ గోదావరి లంకల్లో వణుకు



గోదా వరి ఎగువన పెరుగుతున్న వరద ఉధృతికి దిగువున నదీపాయలు నిండుగా ప్రవహిస్తు న్నాయి. దీంతో కోనసీమలోని గోదావరి లంక గ్రామాల్లో వణుకు మొదలైంది. ధవళేశ్వరం బ్యారేజీ నుంచి దిగువకు 5,29,209 లక్షల క్యూసెక్కుల వరదనీరు సముద్రంలోకి వదు లుతున్నారు. దీంతో కోనసీమ పరిధిలోని దిగువన ఉన్న గౌతమి, వృద్ధగౌతమి, వశిష్ఠ వైనతేయ గోదావరి నదీపాయలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పి.గన్నవరం మండల పరి ధిలోని గంటిపెదపూడి, ఉడిమూడి శివారు బూరుగులంక, పెదపూడిలంక, అరిగెలవారి పేట, ఉడిమూడిలంక గ్రామస్తులు బూరుగు లంక నదీపాయ నుంచి ఇంజన్ పడవలపై రాకపోకలు సాగిస్తున్నారు. అలాగే ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రామాలైన పెదమల్లంక, అనగార్లంక, అయోధ్యలంక తదితర లంకగ్రామాల ప్రజానీకం పడవలపై రాకపో కలు సాగిస్తున్నారు. నదీపరీవాహక ప్రాంతా ల్లోకి వరదనీరు చేరడంతో స్థానిక కూరగా యల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ప్రస్తుతం బూరుగులంక రేవు వద్ద అధికారులు రెండు ఇంజన్ పడవలు ఏర్పా టుచేసి పర్యవేక్షణ చేస్తున్నారు. ఆదివారం కాజ్‌వేపై నుంచి నీరు ప్రవహించే అవకాశం ఉంది. వరద ఉధృతి నేపథ్యంలో పి.గన్న వరం హెడ్‌వర్క్స్ కార్యాలయం వద్ద ఇసుక బస్తాలు, సంచులు, కర్రలను అధికారులు సిద్ధంచేశారు. అయితే భద్రాచలం వద్ద శని వారం మధ్యాహ్నం నుంచి వరద ఉధృతి తగ్గుముఖం పట్టడంతో స్థానిక ప్రజానీకం, అధికారులు ఊపిరిపీల్చుకుంటున్నారు.

కోనసీమలో ఉధృతంగా..

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి వరదతో ఉధృతంగా ప్రవహిస్తోంది. వరదనీటిని బ్యా రేజీ దిగువకు విడుదల చేయడంతో పాటు ప్రధాన కాల్వలకు నీటి సరఫరా పెంచడంతో ఆత్రేయపురం మండలంలోని గోదావరి సెం ట్రల్ డెల్టా పరిధిలోని కాలువల అంచులను తాకుతూ ప్రవహిస్తున్నాయి. దీంతో అ ఉధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఆలమూరు మండలంలోని బడుగువానిలంక, చెముడు లంక, చొప్పెల్ల, జొన్నాడ ఆలమూరు, మడికి లంక భూముల్లోని వేలాది ఎకరాల్లో వివిధ రకాల వాణిజ్య పంటల సాగు జరుగుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గౌతమి, వృద్ధ గౌతమి తొగరపాయలు పోటెత్త డంతో అయినవిల్లి మండలంలో నదీపాయల వెంబడి ఉన్న సారవంతమైన భూములు నదీగర్భంలో కలిసిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ప్రస్తుతం ముక్తేశ్వరం తొగరపాయలో పాతవంతెనను వరద తాకింది. రెండు రోజులుగా నిలకడగా ఉన్న నీటిమట్టం క్రమంగా పెరుగుతుండడంతో పల్లపు ప్రాంతాల్లో ఉంటున్నవారు తమ వస్తు వులను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నా రు. కె.గంగవరం మండలం కోటిపల్లి వద్ద పుష్కరాలరేవులోని సగం మెట్ల వరకు వరద నీరు చేరుకుంది. ఫెర్రీ రేవులో ర్యాంపు వరకు వరదనీరు చేరింది. ఇప్పటికే ఫెర్రీ రేవులో రాకపోకలు నిలిపివేశారు. మామిడికుదురు మండలం అప్పనపల్లి, పెదపట్నంలంక, పెదపట్నం, పాశర్లపూడి గ్రామాల్లోని పలు పల్లపు ప్రాంతాలు వరద నీట మునిగాయి. ఆయా గ్రామాల ప్రజలు తమ వస్తువులను మెరక ప్రాంతాల్లోకి చేర్చుకుని జాగ్రత్త పడుతున్నారు. వైనతేయ గోదావరిలో వరదనీరు లంక గ్రామాలకు చేరువైంది. అల్లవరం మండలం బోడసకుర్రు, గోపాయిలంక, రెబ్బనపల్లి తదితర గ్రామాలకు వరద ముంపు ఉండే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

మొదటి పేజీ తరువాయి


## రష్యాకు 40శాతం ఆయుధాలు ఉత్తరకొరియా సరఫరా: ఉక్రెయిన్



ఈ కబురు: ఉక్రెయిన్‌పై జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రష్యా కు ఉత్తరకొరియా మద్దతుగా ఉన్న సంగతి తెలిసిందే. ఈక్రమంలో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. తమతో జరుగుతున్న యుద్ధంలో వాడే 40 శాతం ఆయుధాలు ఉత్తరకొరియా నుంచే రష్యాకు అందుతున్నాయని ఉక్రెయిన్ ఆరోపించింది. ఉక్రెయిన్ మిలిటరీ ఇంటెలిజెన్స్ అధ్యక్షుడు కైరులా బుడనోవ్ ఈవిషయాన్ని బయటపెట్టారు. గతేడాది రష్యా అధ్యక్షుడు పుతిన్ , ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ ల మధ్య మిలిటరీ ఒప్పందం జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఒప్పందంలో భాగంగా ఉ.కొరియా అనేక బాలిస్టిక్ క్షిపణులు, ఫిరంగి వ్యవస్థలను మాస్కోకు చేరవేస్తున్నట్లు తెలిపారు. దీనికి బదులుగా రష్యా నుంచి పెద్దమొత్తంలో నగదు, టెక్నాలజీని ఉత్తరకొరియా పొందుతున్నట్లు వెల్లడించారు. ఈసందర్భంగా కాల్పుల విరమణ ఒప్పందం వీలైనంత త్వరగా జరగాలని బుడనోవ్ ఆశాభావం వ్యక్తంచేశారు.యుద్ధంలో రష్యాకు బేషరతుగా మద్దతిస్తున్నట్లు కిమ్ ఇప్పటికే ప్రకటించారు. మిలిటరీ ఒప్పందం నేపథ్యంలో ఇరుదేశాల మధ్య సైనిక సంబంధాలు తీవ్రంగా బలపడ్డాయి. ఈ క్రమంలో మరో 30 వేల మంది సైనికులను మాస్కోకు మద్దతుగా పంపేందుకు కిమ్ సిద్ధమైనట్లు ఇటీవల వార్తలు కూడా వచ్చాయి. గతేడాది కుర్స్క్ ప్రాంతంలోకి ఉక్రెయిన్ సేనలు చొచ్చుకురావడంతో.. నవంబర్‌లో దాదాపు 11,000మంది సైనికులను కిమ్ ప్రభుత్వం పంపించింది. ఇదిలాఉండగా.. రష్యా ఉక్రెయిన్‌ల మధ్య కాల్పుల విరమణ చేసేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రయత్నిస్తున్నారు. పలుమార్లు పుతిన్‌తోనూ ఫోన్లో మాట్లాడారు. అయినప్పటికీ ఈ చర్చలు ముందుకు సాగకపోవడంపై ఆయన అసంతృప్తికి గురయ్యారు. కాగా.. అమెరికా సైనిక ఆయుధ నిల్వలు తగ్గాయనే ఆందోళనల నేపథ్యంలో గతంలో ఆమోదించిన కీలక ఆయుధాల సరఫరాను అమెరికా ఉక్రెయిన్‌కు నిలిపివేసినట్లు గతంలో ట్రంప్ పేర్కొన్నారు. ఆ నిర్ణయంపై యూటర్న్ తీసుకున్న ట్రంప్ పుతిన్ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నందున కీవ్‌కు ఆయుధాలు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

## ఏపీ నగరాలకు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు.. స్పందించిన సీఎం చంద్రబాబు



**ఈ కబురు అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, రాజమహేంద్రవరం, విజయవాడ, తిరుపతి, గుంటూరు నగరాలకు కేంద్ర ప్రభుత్వం వివిధ కేటగిరీల్లో స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులను ప్రకటించిన విషయం తెలిసిందే. ఏపీలోని 5 నగరాలకు అవార్డులు రావడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల్లో రాష్ట్రం కనబరిచిన ప్రతిభకు పురపాలక శాఖ, జిల్లాల కలెక్టర్లు, పురపాలక కమిషనర్లు, అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు, పౌరులకు అభినందనలు తెలిపారు. ఈ అవార్డులు స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర మిషన్ ప్రభావాన్ని మరింత ప్రత్యేకంగా చూపుతున్నాయని సీఎం పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో స్పెషల్ కేటగిరీ మినిస్టీరియల్ అవార్డును విశాఖ నగరం దక్కించుకుంది. రాష్ట్ర స్థాయిలో మినిస్టీరియల్ అవార్డుకు రాజమహేంద్రవరం ఎంపికైంది. స్వచ్ఛ సూపర్‌లీగ్ సిటీస్ విభాగంలో విజయవాడ, గుంటూరు, తిరుపతి నగరాలు ఎంపికయ్యాయి.**

మొదటి పేజీ తరువాయి

# న్యాయవాద వృత్తిలో నైపుణ్యం, సృజనకే ప్రాధాన్యం




ఈ కబురు, హైదరాబాద్: న్యాయవాద వృత్తిలో నైపుణ్యంతోపాటు సృజనాత్మకత అవసరమని, అవి పాటించినవారే ఉన్నత శిఖరాలకు చేరుకోగలుగుతారని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ అన్నారు. వర్ణ వివక్ష, సామాజిక వివక్షపై పోరాడిన న్యాయవాదుల వారసత్వాన్ని అందిపుచ్చుకోవాలని యువ న్యాయవాదులకు పిలుపునిచ్చారు. న్యాయవాద వృత్తిలో అడ్డంకులుంటాయని, వాటిని అధిగమించి ముందుకు సాగాలని సూచించారు.న్యాయవ్యవస్థలో విశ్వాసం, నిబద్ధత, ప్రజా సేవకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. హైదరాబాద్ షామీర్‌పేటలోని నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలో 22వ స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జస్టిస్ బీఆర్ గవాయ్, గౌరవ అతిథిగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ, నల్సార్ చాన్స్‌లర్, రాష్ట్ర హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్‌పాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సీజేఐ పలుసూచనలు, సలహాలు ఇచ్చారు.

**విదేశీ విద్యపై మోజు వద్దు..**

'నల్సార్ అంటే విద్యా నైపుణ్యం మాత్రమే కాదు.. చట్ట విలువల పట్ల దాని లోతైన నిబద్ధత. దేశంలో జాతీయ న్యాయ విశ్వవిద్యాలయాలు ఇతర సంస్థల కంటే మెరుగ్గా ప్రమాణాలు పాటిస్తున్నాయి. కొత్త ప్రపంచం, సాంకేతిక పరిణామాలకు ప్రతిస్పందనగా వృత్తి అభివృద్ధి చెందుతున్నా.. ఇంకా బలమైన పునాదులు అవసరం. సహచరుల ఒత్తిడి కారణంగా విదేశీ విద్యపై మోజు పెంచుకోవద్దు. అంతర్జాతీయ అర్హతతోనే ఎదుగుదల సాధ్యమన్నది అవాస్తవం.దేశంలో నాణ్యమైన విద్యకు కొదవలేదు. కొందరు ఆర్థిక భారమైనా విదేశాలకు వెళ్లాలని భావించడం సరికాదు. అది ఆ కుటుంబాలను అప్పుల్లో మునిగేలా చేస్తుంది. ఎల్‌ఎల్‌బీతోనే ఆగిపోకుండా ఎల్‌ఎల్‌ఎం సహా ఉన్నత చదువులపై దృష్టి సారించాలి. కోర్టు, కక్షిదారుల ముందు న్యాయవాదులు తమను తాము నిరూపించుకునేందుకు నిరంతరం కష్టపడాలి. న్యాయస్థానం ఇచ్చే తీర్పులపై అవగాహన పెంపొందించుకోవాలి. అప్పుడే సమర్థవంతమైన న్యాయవాదిగా నిలబడగలుగుతారు' అని సూచించారు.విద్యార్థులకు బంగారు పతకాలు అందజేస్తున్న సుప్రీంకోర్టు సీజే గవాయ్, జస్టిస్ పీఎస్. నరసింహ, హైకోర్టు సీజే జస్టిస్ సుజయ్‌పాల్, సీఎం రేవంత్‌రెడ్డి నిబద్ధతతో ముందుకు సాగాలి..

విద్యా నైపుణ్యం, రాజ్యాంగ విలువలు, సమ్మిళిత వృద్ధికి నల్సార్ కట్టుబడి ఉందని వర్సిటీ వీసీ శ్రీకృష్ణదేవరావు అన్నారు. ఎస్సీ, ఎస్టీ (అత్యాచార నిరోధక) చట్టం కింద ప్రత్యేక కోర్టుల ఆధునీకరణపై కేంద్రంతో కలిసి పని చేశామని చెప్పారు. డిగ్రీలు అందుకుని వెళ్తున్న విద్యార్థులు నిబద్ధతతో ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా డిగ్రీలు పూర్తి చేసుకున్న పీహెచ్‌డీ, ఎల్ఎల్‌ఎం, ఎంబీఏ, ఎంఏ (పన్ను చట్టాలు), ఎంఏ (క్రిమినల్ జస్టిస్ మేనేజ్‌మెంట్), బీఏ ఎల్‌ఎల్‌బీ(హానర్స్), బీబీఏ (హానర్స్), బీబీఏ, పీజీ డిప్లొమా ప్రోగ్రామ్ విద్యార్థులకు పట్టాలను అందజేశారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జస్టిస్ బీఆర్ గవాయ్, రేవంత్‌రెడ్డి పసిడి పతకాలు ప్రదానం చేశారు. అత్యధికంగా ఇషికా గార్గ్ 8, ఖండేకర్ సుకృత్ శైలేంద్ర 7, అర్చిత సతీశ్ 6 పతకాలు సాధించారు. రెండు వీసీ మెడల్స్‌తో కలిపి మొత్తం 58 బంగారు పతాకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ శామ్‌కోషి, జస్టిస్ వినోద్‌కుమార్, జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి, జస్టిస్ లక్ష్మీనారాయణ అలిశెట్టి, బార్ కౌన్సిల్ చైర్మన్ ఏ.నరసింహారెడ్డి, అడ్వొకేట్ జనరల్ ఏ.సుదర్శన్‌రెడ్డి, వర్సిటీ రిజిస్ట్రార్ కె. విద్యుల్లతారెడ్డి, కేంద్ర సామాజిక న్యాయ సాధికారిత శాఖ కార్యదర్శి అమిత్ యాదవ్ (ఐఏఎస్) తదితరులు పాల్గొన్నారు. స్నాతకోత్సవం సందర్భంగా సీజేఐతో సీఎం రేవంత్‌రెడ్డి మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు.

**ఏఐతో సత్వర న్యాయం సాధ్యమే..**

'ఏటా న్యాయవాద విద్యలోకి వచ్చే వారు పెరుగుతున్నారు. అయితే, వృత్తిలో నైపుణ్యం పెంచుకున్నవారే ఉన్నత శిఖరాలకు ఎదుగుతారు. దేశానికి ఉత్తమ న్యాయవాదుల అవసరం ఎంతో ఉంది. మనదేశం ఎదుర్కొంటున్న చట్టపరమైన సవాళ్లకు పరిష్కారం చూపాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. న్యాయవ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)ను వినియోగించాల్సిన సమయం ఆసన్నమైంది. సరై న పద్ధతిలో ఉపయోగిస్తే సత్వర న్యాయం అందించేందుకు దోహదం చేస్తుంది. స్నేహితులు, కుటుంబం, పుస్తకాలు, అభిరుచులు, ఆరోగ్యం, ఊహ.. ఈ ఐదు అంశాలు ఎప్పు డూ చెక్కుచెదరకుండా చూసుకోవాలి'అని ఉద్బోధించారు.

# రాష్ట్రాల అభివృద్ధే దేశ అభివృద్ధి

- కేంద్రం, రాష్ట్రాలు పరస్పరం గౌరవించుకోవాలి
- రాష్ట్రానికి భారంగా అధిక శాతం వడ్డీలు: సీఎం రేవంత్‌రెడ్డి
- ప్రధాని ఆర్థిక సలహా మండలి చైర్మన్ మహేంద్ర దేవ్ భేటీ



ఈ కబురు, హైదరాబాద్: సమాఖ్య విధానంలో కేంద్రం, రాష్ట్రాలు పరస్పరం గౌరవించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. శనివారం జూబ్లీహిల్స్ నివాసంలో సీఎంను ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి చైర్మన్ ఎస్.మహేంద్రదేవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... 'రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది.హైదరాబాద్‌తోపాటు పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టిసారించాం.యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాం. రాష్ట్రంలో పారిశ్రామిక రంగంతో పాటు సేవ ల రంగం అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందిస్తున్నాం. ఉద్యోగులకు సముచిత అవకాశాలు కల్పిస్తేనే రాష్టానికి కంపెనీలు వస్తాయి. హైదరాబాద్ చుట్టూ రీజినల్ రింగ్ రోడ్ నిర్మిస్తాం. రీజినల్ రింగ్ రోడ్‌కు అనుసంధానంగా రేడియల్ రోడ్లు నిర్మిస్తున్నాం'అని వివరించారు.ఈ సందర్భంగా తెలంగాణను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లే అంశంపై చర్చ జరిగింది. అధిక వడ్డీల కారణంగా రాష్ట్రాభివృద్ధి కుంటుపడుతోందని, తిరిగి చెల్లింపులు కష్టం అవుతోందని సీఎం తెలిపారు. వడ్డీలు చెల్లించడం కోసమే రాష్ట్ర ఆదాయం ఖర్చు చేయాల్సి వస్తోందన్నారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్

## 590 మంది వేదపండితులకు నిరుద్యోగ భృతి

ఈ కబురు,తిరుమల: టీటీడీలో అన్యమత ఉద్యోగులు ఉన్నది వాస్తవమేని దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. శనివారం తిరుమలలోని అన్నమయ్య భవనంలో టీటీడీ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించిన ఆయన అనంతరం మీడియాతో మాట్లాడారు. గతంలో టీటీడీ కాలేజీలు, స్కూళ్లు, పరిపాలన విభాగాల్లో హిందూయేతరులను ఉద్యోగులుగా నియమించారని చెప్పారు. వీరు ఎంతమంది ఉన్నారనే దానికి సంబంధించి పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని టీటీడీని కోరామని తెలిపారు. ఉద్యోగుల సర్వీస్ రూల్‌స్‌ను దృష్టిలో పెట్టుకుని, న్యాయపరమైన చిక్కులు ఏమైనా ఉంటాయా అనే విషయం క్షుణ్ణంగా తెలుసుకున్న తర్వాతే వారిని ఏ విభాగాలకు బదిలీ చేయాలో త్వరలోనే నిర్ణయిస్తామని చెప్పారు. టీటీడీ నుంచి దేవదాయ శాఖకు ఎంత సీజీఎఫ్ రావాలనే అంశంపై సమావేశంలో చర్చించామని, సీఎంతో మరోమారు చర్చించి నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 599మంది నిరుద్యోగ వేదపండితులకు రూ.3వేల చొప్పున సంభావన ఇచ్చే అంశంపై కూడా చర్చించామని చెప్పారు. విజయవాడ కనకదుర్గమ్మ ఆలయానికి వెళ్లే మార్గం పక్కనే ఉన్న 2.10 ఎకరాల భూమిని అమ్మవారి ఆలయానికి లీజుకు ఇవ్వాలని కోరగా, టీటీడీ సానుకూలంగా స్పందించిందని చెప్పారు.ఈ స్థలం అందుబాటులోకి వస్తే బహుళ అంతస్థుల కార్ పార్కింగ్, వసతి సముదాయాలతో పాటు మరో నూతన రోడ్డు భక్తులకు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. దీంతో ఒక మార్గంలో భక్తులు పైకి వెళితే మరో మార్గంలో కిందకు వస్తారని వివరించారు. దేవదాయ శాఖ పరిధిలో రూ.5లక్షలకు పైబడి, రూ.25లక్షల కంటే తక్కువ ఆదాయం ఉన్న ఆలయాలు మొత్తం 1,014 ఉన్నాయని, వీటికి ఆగస్టులో నూతన పాలకవర్గాలను నియమిస్తామని వెల్లడించారు. అలాగే రూ.25లక్షల నుంచి రూ.5కోట్ల పైబడి ఆదాయం ఉన్న 500 ఆలయాలకూ రెండు, మూడు నెలల్లోనే పాలకవర్గాలను నియమిస్తామని మంత్రి చెప్పారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆలయాల నిర్మాణాలకు రూ.147 కోట్లు విడుదల కాక నిలిచిపోయాయని, ఖర్చుల వివరాలు అందగానే ఆ నిధులు విడుదల చేస్తామని టీటీడీ తెలిపిందని ఆనం పేర్కొన్నారు. ఈ సమావేశంలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, దేవదాయ శాఖ కార్యదర్శి వినయ్‌చంద్ పాల్గొన్నారు.



## మెక్సికో, ఈయూపై 30శాతం సుంకం.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన



ఈ కబురు: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మెక్సికో, యూరోపియన్ యూనియన్ పై 30 శాతం సుంకం విధించారు. ఆగస్టు 1 నుంచి ఈ టారిఫ్ అమల్లోకి రానున్నట్టు తెలిపారు. తన సోషల్ మీడియా ప్లాట్ ఫాం అయిన ట్రూత్ సోషల్‌లో శనివారం ప్రకటన చేశారు. మెక్సికో, ఈయూలకు పంపిన టారిఫ్ లేఖలను వెల్లడించారు. మెక్సికో అమెరికాలోకి అక్రమ వలసదారుల రవాణాను, ఫెంటానిల్ వంటి మాదకద్రవ్యాలను ఆపడంలో కొంతవరకు సహాయపడిందని తెలిపారు. కానీ ఉత్తర అమెరికా నార్కోట్రాఫికింగ్ ప్లేగ్రౌండ్‌గా'గా మారకుండా ఆపడంలో మెక్సికో విఫలమైందని అందుకే 30 శాతం సుంకం విధించాల్సిన అవసరం ఏర్పడిందనిపేర్కొన్నారు.అలాగే ఈయూ వాణిజ్యం పూర్తిగా ఏకపక్షంగా ఉందని, దాని వల్ల అమెరికాకు ప్రమాదమని తెలిపారు. ప్రతీకార చర్యలకు పాల్పడితే సుంకాలను మరింత పెంచుతామని హెచ్చరించారు. కాగా, ఈయూ, మెక్సిలో యూఎస్‌తో కొంత కాలంగా చర్చలు జరుపుతున్నాయి. కానీ డీల్ కుదరకపోవడంతోనే ట్రంప్ టారిఫ్‌లను ప్రకటించినట్టు తెలుస్తోంది.

# రాజకీయాల్లోకి గవర్నర్లు దూరడం సరికాదు:

## సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఏ. విజయ రాఘవన్

ఈ కబురు,హైదరాబాద్: ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో గవర్నర్లు ఆ ప్రభుత్వాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు ఏ విజయ రాఘవన్ అన్నారు. రాజకీయ వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటుండడంతో రాజ్ భవన్‌లు ప్రత్యామ్నాయ సచివాలయాలుగా మారుతున్నాయని విమర్శించారు. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదం అని, ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదని అన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా శనివారం హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం తో కలిసి విజయ రాఘవన్‌మీడియా సమావేశంలో మాట్లాడారు. దేశంలో 12 విశ్వవిద్యాలయాలు ఉంటే 11 వర్సిటీలకు గవర్నర్లు వీసీలను నియమించడం లేదన్నారు. వర్సిటీలకు ఛాన్సలర్ గా ఉంటున్న గవర్లర్లు అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారని, అధికారాలను దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. బీహార్ లో ఓట్లను తొలగిస్తున్నారని, ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు వంటిదన్నారు.దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని బీజేపీ చూస్తున్నదని ఆధార్, రేషన్ కార్డులను పరిగణలోకే తీసుకోవడం లేదన్నారు. కార్పొరేట్ అనుకూల, ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్య ఉద్యమాలు నిర్మించాలని పార్టీ నేతలకు పిలుపు నిచ్చారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో స్వతంత్రంగా ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్రంలోనూ ప్రజా వ్యతిరేక విధానాలపై రాష్ట్ర కమిటీ చర్చించి కార్యాచరణ ను రూపొందించాలన్నారు. నాలుగు లేబర్ కోడ్ లని అమలు చేయాలని చూస్తున్న కేంద్రం కార్పొరేట్ అనుకూల, ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నదని ఏ విజయ రాఘవన్ విమర్శించారు. బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 9న దేశ వ్యాప్త సమ్మెకు కార్మికులు, రైతులు, కూలీల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. వ్యవసాయ వస్తువులపైన కేంద్రం ఇంకా సుంకాలు విధిస్తున్నదని ఇది రైతులపై భారం పడుతున్నదన్నారు.మెరికా అధ్యక్షుడు ట్రంప్ విధిస్తున్న టారిఫ్ లపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. భారత ప్రజలు, పారిశ్రామిక వేత్తలు నష్టపోకుండా ఉండేలా వారికి భరోసా కల్పించేలా కేంద్రం ప్రకటన చేయాలన్నారు. అమెరికా విధిస్తున్న టారిఫ్ లను వ్యతిరేకంచాలని, అమెరికా టారిఫ్ పై చైనా స్పష్టమైన విధానాన్ని ప్రకటించిందని అదే తరహా లో మోడీ ప్రభుత్వం స్పందించాలని ఏ విజయ రాఘవన్ డిమాండ్‌చేశారు. అమెరికాకు అనుకూలంగా టారిఫ్ లని ట్రంప్ పెంచడంపై భారత ప్రజల మనోభావాలకు అనుగుణంగా మోడీ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని కోరారు. దేశంలో మానవ హక్కులపై దాడి జరుగుతున్నదని, ముస్లిం, మైనారిటీ లపై బీజేపీ దాడి చేస్తున్నదన్నారు. ఇందుకు కారణం కేంద్ర మంత్రులు కొందరు విద్వేషాలు రెచ్చగొట్టేలా మాట్లాడుతుండడమేనన్నారు. అస్సాం, బెంగాల్ లో మైనార్టీలపై దాడులు జరుగుతున్నాయని, భారత పౌరసత్వం నిరూపించుకోవాలని చెప్తున్నారని గుర్తు చేశారు. మావోయిస్టుల రాజకీయ విధానానికి తాము మద్ధతు ఇవ్వడం లేదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కానీ మావోయిస్టులను అంతమొందిస్తామని కేంద్ర హోం శాఖ ప్రకటించడం మానవ హక్కులను ఉల్లంఘించడమే అవుతుందని విజయ

**కార్మికుల పని గంటలు పెంచడం అన్యాయం: బీవీ రాఘవులు**

తెలంగాణలో 8 గంటల పని దినాలను 10 గంటలకు పెంచుతూ రేవంత్ సర్కార్ 282 జీవో తీసుకు రావడం దురదృష్టకరం అని బీవీ రాఘవులు అన్నారు. పని గంటలను పెంచే విధంగా బీజేపీ సర్కార్ ప్రయత్నం చేస్తోందని, ఇందుకు ప్రభుత్వం సహకరిస్తోందని విమర్శించారు. దక్షిణ తెలంగాణలో సోయా పంట కీలకంగా ఉందని, అమెరికా సుంకాలకు మోదీ ప్రభుత్వం లొంగిపోతే పంటలు, పాల ఉత్పత్తులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. అమెరికా ఒత్తిడికి మోడీ ప్రభుత్వం లొంగితే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో కార్ల వ్యాపారం, ఫార్మా ఇండస్ట్రీ నష్టపోయే ప్రమాదం ఉందని, అమెరికా సుంకాలకు మోడీ ప్రభుత్వం లొంగిపోయే ఆలోచనలో ఉన్నారని బీవీ రాఘవులు విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ తీరుపైన రేవంత్ రెడ్డి ముందుకు రావాలని కోరారు. రాష్ట్ర సమస్యలపై ఢిల్లీకి వెళ్లి ప్రభుత్వ పెద్దలను కలుస్తున్న రేవంత్ రెడ్డి ఈ అంశాలను లేవనెత్తాలని డిమాండ్‌చేశారు. అమెరికాను పొగడటమే కాదు దాని వల్ల జరుగుతున్న నష్టాన్ని ముఖ్యమంత్రి గ్రహించగలగాలని అన్నారు.కల్తీ కల్లు ఘటనపై ముఖ్యమంత్రి స్వంరాష్ట్రంలో కల్తీ కల్లు ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించాలని సీపీఐ (ఎం )రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ కోరారు. డ్రగ్స్‌ను అరికడతానన్న సీఎం రేవంత్‌కల్తీకల్లు మృతుల గురించి స్పందించరా? అని ప్రశ్నించరా అని ప్రశ్నించారు. బసవతారకం నగర్ లో పేదల ఇండ్లను కూల్చడం దుర్మార్గం అన్నారు. 40 ఏండ్ల నుంచి ప్రజలు అక్కడే నివాసం ఉంటున్నారన్నారు. అధికారంలోకి రాకముందు బసవతారక్ నగర్ లో ఇండ్లు నిర్మిస్తామని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి, ఇప్పుడు ఇండ్లు కూల్చడం ఏంటి..? అని ప్రశ్నించారు. ప్రజా వ్యతిరేక విధానాలను ప్రభుత్వం మానుకోవాలని తమ పార్టీగా డిమాండ్‌చేస్తున్నానన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తే భవిషత్ పోరాటాలకు సిద్ధం అవుతాం అని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం బీసీల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం అయినా అమలు చేయాలని కోరారు.




## కాళేశ్వరం కూలిపోయిందని ఊరికే బద్నాం చేస్తున్నారు: హరీశ్‌రావు



ఈ కబురు ,సిద్దిపేట: కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే కాళేశ్వరం నుంచి నీళ్లు ఆపుతున్నారని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. కాళేశ్వరం కూలిపోయిందని ఊరికే బద్నాం చేస్తున్నారని మండిపడ్డారు. సిద్దిపేటలో 167 మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. ‘‘వర్షాలకు గోదావరిలో 8 లక్షల క్యూసెక్కులు వృథాగా పోతున్నాయి. మోటార్లు ఆన్ చేయకుండా రాజకీయాలు చేస్తున్నారు. మోటార్లు ఆన్ చేస్తే వారం రోజుల్లో రంగనాయకసాగర్ నిండిపోతుంది. మేడిగడ్డ కూలితే మోటార్లు, లారీలు ఎలా నడుస్తున్నాయి? రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్‌లు కాళేశ్వరంలో భాగం కావా? ఇవేమీ చూడకుండా కాళేశ్వరం కూలిపోయిందని అసత్య ప్రచారం చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అసెంబ్లీలో చర్చపెడితే.. మీరేం చేశారో.. మేమేం చేశామో మాట్లాడుకుందాం.కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే కాళేశ్వరం నుంచి నీళ్లు ఆపుతున్నారు. రెండు పిల్లర్లకు మరమ్మతులు చేస్తే ఆరు నెలల్లో నీళ్లు ఇవ్వొచ్చు. మేం ప్రశ్నించడంతోనే కల్వకుర్తి మోటార్లు ఆన్ చేశారు. నాట్లకు నాట్లకు మధ్య కేసీఆర్ రైతుబంధు ఇచ్చారు. ఓట్లకు ఓట్లకు మధ్య మీరు రైతుభరోసా ఇస్తున్నారు. రైతుభరోసాను ఎలా కోత పెడదామనే చూస్తున్నారు’’ అని హరీశ్‌రావు ఆరోపించారు.

**సీతారామ ప్రాజెక్టు ఫలాలు రైతులకు అందడం సంతోషంగా ఉంది**

గోదావరి జలాలను ఖమ్మం జిల్లాకు తరలించి సస్యశ్యామలం చేయాలన్న సంకల్పంతో కేసీఆర్ ముందుచూపుతో నిర్మించిన సీతారామ ప్రాజెక్టు ఫలాలు రైతులకు అందడం సంతోషంగా ఉందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు తెలిపారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా నీరు విడుదల చేసిన నేపథ్యంలో ఆయన ‘ఎక్స్’ వేదికగా స్పందించారు. ఎట్టకేలకు సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు మోటార్లు ఆన్ చేసి నీళ్లు అందించడంతో.. రైతులు కేసీఆర్ కృషిని గుర్తు చేసుకుంటున్నారని పేర్కొన్నారు.గోదావరి జలాలను కృష్ణా జలాలతో అనుసంధానం చేసే ఈ ప్రాజెక్టు విలువ ఏంటో ఇప్పుడు అనుభవంలోకి వచ్చిందని చెప్పారు. నదీ జలాల సద్వినియోగానికి కేసీఆర్ చిత్తశుద్ధితో చేసిన కృషికి సీతారామ ప్రాజెక్టు ఓ సజీవ సాక్ష్యమని పేర్కొన్నారు. కన్నెపల్లి పంప్ హౌస్ మోటార్లు కూడా ఆన్ చేసి సాగు నీటి కోసం ఎదురుచూస్తున్న రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## 16వ రోజ్‌గార్ మేళా.. 51 వేల మందికి నియామక పత్రాలు అందజేసిన ప్రధాని మోడీ



**ఈ కబురు: భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ16 వ రోజ్‌గార్ మేళాలో భాగంగా ఈ రోజు ఉదయం 11 గంటలకు 51,000 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం, వివిధ సంస్థల ఉద్యోగాలకు జరిగిన పోటీ పరీక్షల్లో ఉద్యోగం సాధించిన వారికి ప్రధాని మోడీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా 47 ప్రదేశాల్లో నిర్వహించబడింది. ఈ నియామకాలు రైల్వే, హోం వ్యవహారాల, తపాలా, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, ఆర్థిక సేవలు, కార్మిక & ఉపాధి మంత్రిత్వ శాఖలతో సహా వివిధ విభాగాల్లో జరిగాయి. ఈ సందర్భంగా ప్రధానమంత్రి కొత్తగా నియమితులైన యువతను ఉద్దేశించి ప్రసంగించారు.**

**రోజ్‌గార్ మేళా కార్యక్రమం ఉపాధి కల్పనకు ప్రాధాన్యతనిస్తూ యువతకు సాధికారత కల్పించడం, దేశ నిర్మాణంలో వారి పాత్రను పెంపొందించడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ముఖ్యమైన కార్యక్రమం. ఇప్పటివరకు ఈ మేళాల ద్వారా 10 లక్షలకు పైగా నియామక పత్రాలను ఉద్యోగాలు సాధించిన వారికి అందజేశారు. కొత్తగా నియమితులైన వారికి 'కర్మయోగి ప్రారంభ్' ఆన్‌లైన్ శిక్షణా కోర్సు ద్వారా నైపుణ్యాలను మెరుగుపరుచుకునే అవకాశం కూడా అందుబాటులో ఉంది. ఇది iGOT కర్మయోగి పోర్టల్‌లో 400కు పైగా ఈ-లెర్నింగ్ కోర్సులను అందిస్తుంది.**

## రేపు 3.58 లక్షల కొత్త కార్డుల జారీ



పేదలకు రేషన్ పథకంలో రాష్ట్రం సరికొత్త మైలురాయికి చేరుకుందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. జులై 14 నాటికి రాష్ట్రంలో మొత్తం రేషన్‌కార్డుల సంఖ్య 95,56,625కి.. లబ్ధిదారుల సంఖ్య 3,09,30,911కి పెరగనుందని తెలిపారు. ఆహారభద్రతలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరిలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొనే సభలో కొత్త కార్డుల పంపిణీ జరుగుతుందన్నారు. ఈ మేరకు శనివారం ఉత్తమ్ ఓ ప్రకటన విడుదల చేశారు.

**ఏటా రూ.1150 కోట్ల భారం**

‘కొత్తగా 3,58,187 రేషన్‌కార్డులను సోమవారం జారీ చేయనున్నాం. తద్వారా 11,11,223 మందికి లబ్ధి కలుగుతుంది. పాత కార్డుల్లో కొత్త సభ్యుల్ని 4,41,851 మందిని చేరుస్తున్నాం. మొత్తం 15,53,074 మందికి రేషన్ ప్రయోజనం కలుగుతుంది. మొదటిదశగా నారాయణపేట జిల్లాలో గతంలో నిర్వహించిన సభ ద్వారా 2,03,156 కొత్త కార్డులు మంజూరుచేశాం. అందులో లబ్ధిదారుల సంఖ్య 5,90,488 మంది. పాతకార్డుల్లో అదనంగా చేర్చిన సభ్యులు 6,39,784 మంది. మొత్తం 12,30,272 మంది రేషన్ అందుకుంటున్నారు. రెండోదశ ఈనెల 14వ తేదీ నుంచి లబ్ధిదారుల సంఖ్య 15,53,074 మందికి పెరగనుంది. పేదల సంక్షేమమే లక్ష్యంగా, పారదర్శకతతో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఇది. కొత్త రేషన్ కార్డుల జారీ, పేర్లను చేర్చడం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై ఏడాదికి రూ.1150.68 కోట్ల ఆర్థిక భారం అదనంగా పడుతుంది’ అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.

## ఏడేళ్ల క్రితమే ఫ్యూయల్ స్విచ్‌లపై అమెరికా వార్నింగ్!

ఈ కబురు: అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదానికి ఫ్యూయల్ కంట్రోల్ స్విచ్‌లు ఆఫ్ అవడం కారణం అయ్యుండొచ్చని రిపోర్టులు చెప్తున్నాయి. ఈ క్రమంలో 2018 డిసెంబరులో యూఎస్ ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్ఏఏ) ఇచ్చిన రిపోర్టు కలకలం రేపుతోంది. ఈ రిపోర్టులో కొన్ని బోయింగ్ 737 విమానాల్లో ఉన్న ఫ్యూయల్ స్విచ్‌లు సరిగా పనిచేయడం లేదని, ఆటోమేటిక్‌గా ఆఫ్ అయిపోతున్నాయని ఎఫ్ఏఏ హెచ్చరించింది.ఆ విమానాల్లో ఉపయోగించే స్విచ్‌లనే బోయింగ్ 7878లో కూడా ఆ కంపెనీ వాడుతోంది. అహ్మదాబాద్‌లో కూలిన విమానం ఈ మోడల్‌దే కావడం గమనార్హం. ఈ ఫ్యూయల్ స్విచ్‌ల గురించి ఏడేళ్ల క్రితమే వార్నింగ్ ఇచ్చిన ఎఫ్ఏఏ.. కొన్ని సూచనలు చేసింది. విమానాల్లో ఈ స్విచ్‌లు చెక్ చేసుకోవాలని, కొత్త మోడల్ స్విచ్‌లను వాడాలని సూచించింది. ఇవి కేవలం మార్గదర్శకాలే కానీ తప్పనిసరి అని చెప్పలేదు. ఈ క్రమంలోనే ఎయిరిండియా ఈ రిపోర్టులో ఇచ్చిన మార్గదర్శకాలను పాటించలేదని తెలుస్తోంది.



## టీజీ ఈఏపీసెట్ మాక్ అలాట్మెంట్స్ విడుదల

**-జులై 13 నుంచి 15 వరకు ఆప్షన్లు మార్చుకునేందుకు అవకాశం**

**-జులై 15న ఆప్షన్ల ఫ్రీజింగ్**

**-ఎన్సీసీ, స్పోర్ట్స్ కు ప్రత్యేక రిజర్వేషన్ కేటగిరి సీట్లను కేటాయించలేదు**

**సాంకేతిక విద్యా, టీజీ ఎప్ సెట్ అడ్మిషన్ల కన్వీనర్**

ఈ కబురు: 202526 విద్యా సంవత్సరానికి ఇంజనీరింగ్ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన టీజీఈఏపీసెట్ 2025 పరీక్షలో అర్హత సాధించిన విద్యార్థులకు వెబ్ ఆధారిత కౌన్సెలింగ్ కు సంబంధించిన మాక్ అలాట్మెంట్స్ విడుదలయ్యాయి. విద్యార్థులు తమ మాక్ అలాట్మెంట్లను http://tgeapcet.nic.in వెబ్సైట్ లో చూసుకోవచ్చని సాంకేతిక విద్యా, టీజీ ఎప్ సెట్ అడ్మిషన్ల కన్వీనర్ దేవసేన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మాక్ అలాట్‌మెంట్ కేవలం అవగాహన కోసం మాత్రమే అని విద్యార్థులు గుర్తించాలని పేర్కొన్నారు. అభ్యర్థులు జులై 13 నుండి 15 వరకు తమ ఆప్షన్లను మార్చుకోవచ్చని, ఈ ఆప్షన్లను మొదటి విడత తాత్కాలిక కేటాయింపుకు పరిగణిస్తారని తెలిపారు. ఒకవేళ అభ్యర్థి మాక్ అలాట్‌మెంట్ కోసం ఇచ్చిన ఆప్షన్లను మార్చకపోతే, మొదటి విడత తాత్కాలిక కేటాయింపుకు అవే ఆప్షన్లను పరిగణిస్తారని పేర్కొన్నారు.ఆప్షన్లు ఫ్రీజింగ్ జులై 15న అభ్యర్థి లాగిన్‌లో సేవ్ చేసిన ఆప్షన్లను మొదటి విడత తాత్కాలిక కేటాయింపుకు పరిగణిస్తారన్నారు. మాక్ అలాట్‌మెంట్‌లో ఎన్ సీసీ, స్పోర్ట్స్ వంటి వంటి ప్రత్యేక రిజర్వేషన్ కేటగిరీ సీట్లను కేటాయించలేదని తెలిపారు. సంబంధిత విభాగాల నుండి ప్రాధాన్యతలు అందిన తర్వాత తదుపరి విడతల్లో కేటాయింపులు జరుగుతాయన్నారు. మాక్ అలాట్‌మెంట్ అనేది మాక్ రౌండ్‌లో పాల్గొన్న అభ్యర్థులు నమోదు చేసిన ఆప్షన్ల ఆధారంగా రూపొందించినట్లు తెలిపారు. మొదటి విడత సీట్ల కేటాయింపు మాక్ అలాట్‌మెంట్ నుండి మారే అవకాశం ఉందని, ఇది అభ్యర్థులు మొదటి విడతలో (మాక్ అలాట్‌మెంట్ తర్వాత) నమోదు చేసే ఎంపికల ప్రాధాన్యతపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు.సర్టిఫికెట్ల వెరిఫికేషన్ జులై 1 నుంచి 8 వరకు నిర్వహించారు. జులై 6 నుంచి 10 వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. కాగా సర్టిఫికెట్ వెరిఫికేషన్ కు 95,256 విద్యార్థులు హాజరయ్యారు. 94,059 విద్యార్థులు ఆప్షన్లు నమోదు చేసుకున్నారు. 56,63,308 మంది ఆప్షన్లు స్వీకరించారు. మొత్తం 83,054 సీట్లు అందుబాటులో ఉన్నాయి. అందులో 77,154 సీట్లు కేటాయించారు. 5,900 సీట్లు ఖాళీగా ఉన్నాయి. ఆప్షన్లు ఇచ్చి కూడా కేటాయింపులు పొందని అభ్యర్థులు 16,905 మంది ఉన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల కోటా కింద 6,021 కేటాయింపులు పొందారు. క్రీడా, ఎన్‌సీసీ కోటా సీట్లను తదుపరి విడత కౌన్సెలింగ్‌లలో కేటాయిస్తారు.



## భూమికి తిరిగొచ్చాక వారం పాటు.. వైద్యుల పర్యవేక్షణలోనే శుభాంశు



**యాక్సియం 4 మిషన్‌లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రా ఐఎస్‌ఎస్‌నికి వెళ్లిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా.. భూమికి తిరిగొచ్చాక వారం పాటు.. వైద్యుల పర్యవేక్షణలోనే శుభాంశు**

ఈ కబురు న్యూఢిల్లీ: యాక్సియం4 మిషన్‌లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రా(ఐఎస్ఎస్)నికి వెళ్లిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా ఈ నెల 15న(భారత కాలమానం ప్రకారం) తిరిగి భూమిపై కాలుమోపనున్నారు. ఆ తర్వాత ఆయన ఏడు రోజులపాటు వ్యోమగాముల పునరావాస కేంద్రంలో వైద్యుల పర్యవేక్షణలో గడుపుతారు. ఆయనతోపాటు.. ఇతర వ్యోమగాములు పెగ్గీ విట్సన్, స్లావోస్జ్ ఉజ్నాన్‌స్కీవిస్నియెుస్కీ, టిబర్ కపులుపైనా వైద్యుల పర్యవేక్షణ ఉంటుంది. శుభాంశు, ఇతర వ్యోమగాములు గత నెల 25న నింగిలోకి దూసుకెళ్లిన విషయం తెలిసిందే..! దాదాపు రెండు వారాల పాటు ఐఎస్ఎస్‌లో ఉన్నారు.

## కవిత ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో ఆమెకైనా స్పష్టత ఉందా?: మహేశ్‌కుమార్‌గౌడ్




ఈ కబురు,హైదరాబాద్: కుల సర్వే, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు.. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కీలకమైన ఈ నిర్ణయాలను అభినందించేందుకు కూడా భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్‌కు మనసు రావడం లేదని విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన మహేశ్ కుమార్ గౌడ్.. విపక్షాల తీరుపై విమర్శలు గుప్పించారు.‘‘గతంలో ఎన్నో బిల్లుల విషయంలో భారత రాష్ట్ర సమితి.. భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇచ్చింది. బీసీలకు మేలు జరిగే నిర్ణయంపై మాత్రం కేసీఆర్ నోరు విప్పడం లేదు. కడుపునిండా విషం పెట్టుకొని కౌగిలించుకొన్నట్లుగా విపక్షాల ధోరణి ఉంది. పదేళ్లు అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి బీసీలకు రిజర్వేషన్ల పెంపు అంశంపై ఏనాడూ దృష్టి పెట్టలేదు. మేం సాధించిన రిజర్వేషన్ల పెంపును.. కవిత తన విజయంగా చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. బీసీ రిజర్వేషన్ల పెంపు ప్రక్రియను మేము చేపట్టినప్పుడు కవిత జైలులో ఉన్నారు. తిహాడ్ జైలులో ఉన్న కవిత బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ఎప్పుడు పోరాటం చేశారో చెప్పాలి. ఆమె మాటలు విని తెలంగాణ సమాజం నవ్వుకుంటోంది. కవిత ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో ఆమెకైనా స్పష్టత ఉందా?’’ అని ఎద్దేవా చేశారు.




# హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఏం చేసింది..
# ఆర్బీఐ చర్యలెందుకు?

దేశంలో అతిపెద్ద ప్రైవేట్ బ్యాంక్ అయిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌పై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) చర్యలు చేపట్టింది. రూ .4.88 లక్షలు జరిమానా విధించినట్లు ప్రకటించింది. తన క్లయింట్‌కు టర్మ్ లోన్ మంజూరు చేసేటప్పుడు 'మాస్టర్ డైరెక్షన్ ఫారిన్ ఇన్వెస్ట్మెంట్ ఇన్ ఇండియా' నిబంధనలను విస్మరించిందని, అందుకు గానూ విదేశీ మారక ద్రవ్య నిర్వహణ చట్టం (ఫెమా) సెక్షన్ 11 (3) నిబంధనల ప్రకారం హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌పై జరిమానా విధించినట్లు రిజర్వ్ బ్యాంక్ ఒక ప్రకటనలో తెలిపింది.

నిబంధనల ఉల్లంఘనలపై నిఆర్బీఐ షోకాజ్ నోటీసు జారీ చేయగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చిందని, మౌఖిక సమర్పణలు కూడా చేసిందని రిజర్వ్ బ్యాంక్ తెలిపింది. కేసు వాస్తవాలు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ స్పందనను పరిగణనలోకి తీసుకుని జరిమానా విధించాలని ఆర్బీఐ నిర్ణయించింది.

**శ్రీరామ్ ఫైనాన్స్‌కూ జరిమానా**

డిజిటల్ లెండింగ్ సంబంధిత నిబంధనలను పాటించనందుకు బ్యాంకింగేతర ఫైనాన్స్ కార్పొరేషన్ (ఎన్‌బీఎఫ్‌సీ) అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌పైనా రిజర్వ్ బ్యాంక్ జరిమానా విధించింది. ఆర్బీఐ జారీ చేసిన "రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (డిజిటల్ లెండింగ్) ఆదేశాలు, 2025" లోని కొన్ని నిబంధనలను పాటించనందుకు ఆర్బీఐ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌పై రూ .2.70 లక్షల జరిమానా విధించింది.

2024 మార్చి 31 నాటికి శ్రీరామ్ ఫైనాన్స్ ఆర్థిక పరిస్థితికి సంబంధించి ఆర్బీఐ చట్టబద్ధమైన తనిఖీని నిర్వహించింది. ఆర్బీఐ ఆదేశాలను పాటించకపోవడం, సంబంధిత ఉత్తరప్రత్యుత్తరాల ఆధారంగా, ఆ ఆదేశాలను పాటించడంలో విఫలమైనందుకు జరిమానా ఎందుకు విధించకూడదో కారణం చూపాలని కంపెనీకి నోటీసులు జారీ చేసినట్లు బ్యాంక్ తెలిపింది. రుణగ్రహీతలు నేరుగా రుణ చెల్లింపులను కంపెనీ ఖాతాలో జమ చేయడానికి బదులుగా థర్డ్ పార్టీ ఖాతా ద్వారా రుణ చెల్లింపులను కంపెనీ మళ్లించిందని ఆర్బీఐ తన తనిఖీలో గుర్తించింది. దీంతో శ్రీరామ్ ఫైనాన్స్‌కు జరిమానా విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు రిజర్వ్ బ్యాంక్ తెలిపింది.

# బజాజ్ పల్సర్ ఎన్150 ఇక కనుమరుగు!

ఎంతో పాపులర్ అయిన బజాజ్ పల్సర్ ఎన్150 ఇక కనుమరుగు కానుంది. ప్రముఖ ద్విచక్రవాహన తయారీ సంస్థ బజాజ్ ఆటో ఇటీవల భారత మార్కెట్ కోసం పల్సర్ ఎన్ఎస్ 400 జెడ్ ను అప్ డేట్ చేసింది. అయితే ఈ బ్రాండ్ నిశ్శబ్దంగా పల్సర్ ఎన్ 150 ను నిలిపివేసినట్లు తెలుస్తోంది. పల్సర్ ఎన్ 160 కింద ఉన్న ఈ బైక్ ను బ్రాండ్ అధికారిక వెబ్ సైట్ నుంచి తొలగించారు. దీన్ని వెబ్ సైట్ నుంచి ఎందుకు తొలగించారన్నది తెలియరాలేదు.

అత్యంత ఆదరణ ఉన్న పల్సర్ లైనప్‌లో రెండు 150 సీసీ పల్సర్లు ఉండేవి. వీటిలో ఒకటి క్లాసిక్ పల్సర్ 150 కాగా మరొకటి పల్సర్ ఎన్ 150. క్లాసిక్ పల్సర్ 150కు అప్‌డేటెడ్ స్పోర్టీ లుక్‌తో పల్సర్ ఎన్ 150 బైక్‌ను తీసుకొచ్చారు. డిజైన్, లుక్ పల్సర్ ఎన్ 160 మాదిరిగానే ఉన్న ఈ బైక్ కొనుగోలుదారులలో ఆదరణ పొందిన ఎంపికగా కొనసాగుతోంది.

పల్సర్ ఎన్ 150 స్పెక్స్ విషయానికి వస్తే.. సొగసైన ఎల్‌ఈడీ ప్రొజెక్టర్ హెడ్ ల్యాంప్ దీనికి ఉంది. ఇది ప్రసిద్ధ పల్సర్ హెడ్ ల్యాంప్స్ అధునాతన వెర్షన్ ను సూచిస్తుంది. అంతేకాకుండా మస్కులార్ ఇంధన ట్యాంక్ దీనిస్పోర్టీ వెయిస్ట్‌లైన్‌కు భిన్నంగా ఉంటుంది. ఎన్ 160లో ఉన్నట్టుగానే డిజిటల్ ఇన్‌స్ట్రుమెంట్ ప్యానెల్, ఫ్యూయల్ ట్యాంక్ పై యూఎస్‌బీ పోర్ట్, స్పీడోమీటర్ ఉన్నాయి.

పల్సర్ ఎన్ 150 బైకులో 149.68 సీసీ, ఫోర్ స్ట్రోక్ ఇంజన్ ఉంది. ఇది 14.5బిహెచ్ పి పవర్, 13.5ఎన్ఎమ్ టార్క్ ఉత్పత్తి చేస్తుంది. 5స్పీడ్ ట్రాన్స్‌మిషన్ తో వస్తున్న ఈ బైక్ ముందు భాగంలో టెలిస్కోపిక్ ఫోర్కులు, సస్పెన్షన్ కోసం వెనుక భాగంలో మోనోషాక్ సెటప్ ను కలిగి ఉంది. బ్రేకింగ్ కోసం, స్పోర్ట్ బైక్ ముందు భాగంలో సింగిల్‌ఛానల్ ఎబిఎస్ తో కూడిన 240 మిమీ డిస్క్ బ్రేక్, వెనుక భాగంలో 130 మిమీ డ్రమ్ బ్రేక్ ను అమర్చారు.



# భారత్‌లోని యూజర్లకు ‘ఎక్స్’ గుడ్ న్యూస్..
# ప్రీమియం సబ్‌స్క్రిప్షన్‌పై భారీ తగ్గింపు



ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన సామాజిక మాధ్యమం ‘ఎక్స్’ భారత్‌లోని యూజర్లకు గుడ్ న్యూస్ చెప్పింది. దేశంలో ఎక్కువమంది యూజర్లకు చేరువయ్యేందుకు ప్రీమియం సబ్‌స్క్రిప్షన్‌ను భారీగా 48 శాతం తగ్గిస్తున్నట్లు తన నిర్ణయాన్ని ప్రకటించింది. భారత్‌లోని యూజర్లకు ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ కోసం ఇప్పటివరకు నెలకు రూ.900 వసూలుచేయగా.. దానిని రూ.470కి తగ్గించింది. ప్రీమియం సబ్‌స్క్రిప్షన్‌ను తీసుకున్న వినియోగదారులు బ్లూటిక్ పొందడం సహా సుదీర్ఘ పోస్టులు చేసుకోవడానికి సంస్థ వీలు కల్పిస్తోంది.

వెబ్ మోడ్‌లో ఎక్స్‌ను వినియోగించే వారికి ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ కూడా ఇప్పుడు రూ.650 నుంచి నెలకు రూ.427కి తగ్గించింది. నెలవారీ బేసిక్ సబ్‌స్క్రిప్షన్ ఛార్జీలను రూ.243.75 నుంచి రూ.170కి దాదాపు 30 శాతం తగ్గించింది. బేసిక్ వినియోగదారుల వార్షిక సబ్‌స్క్రిప్షన్‌లను కూడా రూ.2,590.48 నుంచి రూ.1,700 తగ్గించినట్లు ఎక్స్ వెల్లడించింది.

తన ప్లాట్‌ఫామ్ ఆదాయాన్ని పెంచుకొనేందుకు ‘ఎక్స్’ 2023 అక్టోబర్‌లో తొలిసారి ప్రీమియం ప్లస్ సబ్‌స్క్రిప్షన్ తీసుకొచ్చింది. యాడ్ ఫ్రీ ఎక్స్‌పీరియన్స్, సుదీర్ఘ ఆర్టికల్స్ రాసే సౌలభ్యం, సూపర్‌గ్రోక్, గ్రోక్ 4 వంటి AI ఫీచర్ వంటి ప్రత్యేక యాక్సెస్‌ను ఇది వినియోగదారులకు అందిస్తోంది. ఈ ప్లాన్‌ను కూడా తాజాగా రూ.3,470 నుంచి రూ.2,570కి తగ్గించినట్లు ఎక్స్ వెల్లడించింది. మొబైల్‌లో ప్రీమియం ప్లస్ ప్లాన్‌ను వినియోగించే వారికి గతంలో నెలకు రూ.5,100 ఖర్చు అవుతుండగా.. ప్రస్తుత తగ్గింపుతో కేవలం రూ.3,000లకే అందుబాటులోకి వస్తోంది.





# మీ టీవీ ఇక కంప్యూటర్‌గా..
# జియో నుంచి మరో సంచలనం

రిలయన్స్ ఇండస్ట్రీస్ డిజిటల్ విభాగమైన జియో ప్లాట్‌ఫాం మరో వినూత్న ఆలోచనతో ముందుకొచ్చింది. సెట్‌టాప్ బాక్స్ సాయంతో టీవీని డెస్క్‌టాప్‌గా వినియోగించుకునేలా క్లౌడ్ ఆధారిత వర్చువల్ డెస్క్‌టాప్ సేవలను ప్రారంభించింది. జియోపీసీ పేరిట దీన్ని లాంచ్ చేసింది. రిలయన్స్ జియో బ్రాడ్‌బ్యాండ్ వినియోగదారులకు ఉచితంగా ఈ సేవలను అందిస్తోంది. ఫ్రీ ట్రయల్ కూడా ఇన్విటేషన్ ప్రాతిపదికన అందిస్తున్నారు. విడిగా కావాలంటే రూ.5,499కి కొనుగోలు చేయొచ్చు.

ఈ పీసీని వినియోగించాలంటే జియో సెట్ -టాప్ బాక్స్‌తో పాటు కీబోర్డ్, మౌస్ ఉంటే చాలు.. మీ టీవీ స్క్రీన్‌ను వర్చువల్ డెస్క్‌టాప్‌ను మార్చుకోవచ్చు. జియో సెట్ -టాప్ బాక్స్‌ను టీవీకి కనెక్ట్ చేశాక.. జియోపీసీ యాప్‌ను లాంచ్ చేయాలి. తర్వాత మౌస్, కీబోర్డు కనెక్ట్ చేయాలి. జియో పీసీ అకౌంట్‌ను సెటప్ చేయాలి. ఆపై లాంచ్‌నౌ క్లిక్ చేయగానే జియో పీసీ సేవలు అందుబాటులోకి వస్తాయి. ఎడ్యుకేషన్, ఆన్‌లైన్ క్లాసులు, ఇతరత్రా అవసరాలకు వినియోగించుకోవచ్చు. ప్రస్తుతానికి కెమెరాలు, ప్రింటర్లు వంటి వాటిని అనుసంధానం చేసే వెసులుబాటు లేదు.

జియోపీసీ అధికారిక వెబ్‌సైట్ ప్రకారం.. ఇందులో ఓపెన్ సోర్స్ లైబ్రే ఆఫీస్ ప్రీఇన్‌స్టాల్ అయి ఉంటుంది. మైక్రోసాఫ్ట్ ఆఫీస్ యాప్‌లు వాడాలంటే బ్రౌజర్ ద్వారా విడిగా యాక్సెస్ చేసుకోవాలి. ఇది బ్రౌజింగ్‌కు, యాప్‌లను ఉపయోగించడానికి, ఎడ్యుకేషనల్ టూల్స్, ఆన్‌లైన్ తరగతులకు అనువుగా ఉంటుందని వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. క్లౌడ్‌లో నిర్వహించడం వల్ల అప్‌గ్రేడ్ చేయాల్సిన అవసరం కూడా ఉండదని కంపెనీ తెలిపింది. స్థిరమైన ఇంటర్నెట్ కనెక్టివిటీ ఉంటే చాలు. క్లౌడ్ ఆధారిత పీసీని తయారు చేస్తున్నాయని జియో ఇన్ఫోకామ్ ఛైర్మన్ ఆకాశ్ అంబానీ ఈ ఏడాది మార్చిలోనే తెలిపారు. ఇందులో భాగంగా తాజాగా జియో క్లౌడ్‌పీసీని లాంచ్ చేశారు. మరిన్ని వివరాలకు కంపెనీ వెబ్‌సైట్‌ను సందర్శించండి.




# ‘అనతికాలంలో ధనవంతుడు అవ్వడమెలా?’..
# చాట్‌జీపీటీ అదిరిపోయే రిప్లయ్!

ధనవంతుడవ్వాలని ఈ సమాజంలో చాలా మందికి ఉంటుంది. నిత్యం ఆర్థిక సమస్యలు, అప్పుల బాధలు అనుభవించేకంటే.. ధనవంతుడైపోతే జీవితంలో ఉన్న కష్టాలన్నీ ఒకేసారి దాటేయవచ్చన్నది వారి భావన. డబ్బున్న వారికున్న కష్టాలు వారికీ ఉంటాయి. ఆ స్థాయికి చేరడానికి వాళ్లకెన్నేళ్లు పట్టిందనేది మాత్రం ఆలోచించరు. ఈ క్రమంలో నలుగురిలో ‘రిచ్’ అనిపించుకోవడానికి నిచ్చెన మెట్లు త్వరగా ఎక్కేయాలని కొందరు ఉబలాటపడుతుంటారు. ఈ విషయంపై ఓపెన్‌ఏఐకి చెందిన చాట్‌జీపీటీ ఇచ్చిన సమాధానం మాత్రం అద్భుతమనే చెప్పాలి. తక్కువ కాలంలో డబ్బు సంపాదనకు ఉన్న మార్గాలేంటని అడిగినప్పుడు.. దానికి సమాధానం చెప్తూనే, చివర్లో ఇచ్చిన సమాధానం మాత్రం ఆలోచింపజేస్తోంది. ఇంతకీ ఏమని సమాధానం ఇచ్చిందో తెలుసా?

తక్కువ కాలంలో డబ్బు సంపాదనకు ఉన్న మార్గాలేంటని చాట్‌జీపీటీని అడిగినప్పుడు ఆ చాట్‌బాట్ ఈవిధంగా సమాధానం ఇచ్చింది..

మార్కెట్‌లో డిమాండ్ ఉన్నటువంటి డిజిటల్ మార్కెటింగ్, వెబ్ డెవలప్‌మెంట్, డేటా అనలిటిక్స్, వీడియో ఎడిటింగ్ వంటి స్కిల్‌స్‌ను నేర్చుకోవాలి. చాట్‌జీపీటీ, కాన్వా, మిడ్‌జర్నీ వంటి ఏఐ టూల్‌స్‌పై పట్టు సాధించడం ద్వారా నెలకు రూ.1 లక్ష వరకు సంపాదించొచ్చు. ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలుగా ఇవి ఉపయోగపడతాయి.

ఆన్‌లైన్ ఫ్రీలాన్సింగ్, బ్లాగింగ్, అఫ్లియేట్ మార్కెటింగ్; యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్‌లో కంటెంట్ క్రియేషన్, డిజిటల్ ఉత్పత్తుల అమ్మకం వల్ల కూడా ఆదాయం సమకూరుతుంది.

సిప్, స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు, పీపీఎఫ్, రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు కూడా మిమ్మల్ని ధనవంతులుగా మారుస్తాయి.

టెక్, ఫైనాన్స్ వంటి అంశాలపై యూట్యూబ్ వీడియోలు, ఇన్‌స్టా రీల్స్ చేయడం ద్వారా కూడా ఆదాయం సంపాదించొచ్చు.

లింక్డిన్ వంటి నెట్‌వర్కింగ్ ప్లాట్‌ఫామ్‌స్‌లో యాక్టివ్‌గా ఉండండి. నిపుణుల నుంచి కొత్త విషయాలు నేర్చుకోండి. ఈవెంట్లు, సెమినార్లకు హాజరవ్వండి. పాజిటివ్ మైండ్‌సెట్ కలిగిన వ్యక్తులతో పరిచయాలను పెంచుకోండి.

**నో షార్ట్‌కట్స్:**

ధనవంతులు అవ్వడం కోసం లాటరీ, గ్యాంబ్లింగ్, అధిక రిటర్నులు ఇస్తాయని ఆశచూపే పథకాల జోలికెళ్లొద్దు. ఇలాంటివి మీ జీవితాన్ని మరింత రిస్క్‌లో పడేస్తాయంటూ చాట్‌జీపీటీ ఇచ్చిన సమాధానం ఆలోచింపజేస్తోంది.




# టాటా ఎలక్ట్రిక్ కార్లపై అదిరిపోయే ఆఫర్..
# లక్ష వరకు డిస్కౌంట్!

ఇండియాలో కార్ల వినియోగం విపరీతంగా పెరిగింది. పెట్రోల్ అలాగే డీజిల్ ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో... చాలామంది ఎలక్ట్రిక్ వాహనాలకు మొగ్గు చూపుతున్నారు. దీనికి తగ్గట్టుగానే కంపెనీలు రకరకాల కార్లను లాంచ్ చేస్తున్నాయి. ఇలాంటి నేపథ్యంలో టాటా మోటార్స్ అదిరిపోయే శుభవార్త చెప్పింది. తమ ఎలక్ట్రిక్ కార్లపై డిస్కౌంట్ ప్రకటించింది.

గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం.. 15% సేల్స్ తగ్గాయని.. ఈసారి డిస్కౌంట్ ప్రకటించింది. ఇందులో భాగంగానే హారియర్ ఎలక్ట్రిక్ కారుపై లక్ష రూపాయల వరకు డిస్కౌంట్ అందించేందుకు సిద్ధమైంది. అయితే ఇందులో కొన్ని మోడల్స్ పైనే ఈ ఆఫర్ ఉంది. కొన్ని నగరాలకు మాత్రమే ఈ ఆఫర్లు పరిమితం చేసింది. అదే సమయంలో టాటా టియాగో ఎలక్ట్రిక్ కారు లాంగ్ రేంజ్ మోడల్ పైన 40,000 వరకు డిస్కౌంట్ అందిస్తున్నారు.

అంతేకాదు వినియోగదారులు తమ పాత కారును అమ్మేస్తే 20,000 డిస్కౌంట్ కూడా ఇవ్వనున్నారు. ఎక్స్చేంజ్ బోనస్ కింద 20,000 పొందే అవకాశాలు ఉన్నట్లు ప్రకటన చేసింది. అంతేకాదు టాటా నెక్సన్ EV పైన 30 వేల ఎక్స్చేంజ్ బోనస్ అందిస్తున్నారు. అదనంగా ఆరు నెలల పాటు టాటా పవర్ చార్జింగ్ స్టేషన్ లో 1000 యూనిట్ల ఉచిత చార్జింగ్ కూడా ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. టాటా కరువు ఎలక్ట్రానిక్ కారుపై... 50 వేల వరకు ఎక్స్చేంజి బోనస్ కూడా అందిస్తున్నారు. ఈ ఆఫర్ కొన్ని రోజుల వరకు మాత్రమే ఉంటుందని ప్రకటన చేశారు.

# రిటైర్‌మెంట్ తర్వాత ఆ పుస్తకం పూర్తి చేస్తా: రజనీకాంత్



ఎస్.వెంకటేశన్ రచించిన 'వేల్పారి' పుస్తకానికి విశేష పాఠకాదరణ లభించిన సందర్భంగా శుక్రవారం సాయంత్రం చెన్నైలో ఒక ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఇందులో అగ్ర కథానాయకుడు రజనీకాంత్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పుస్తక పఠనం గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి కార్యక్రమానికి తనని ఆహ్వానించడంపై సరదాగా జోకులు వేశారు. ఇలాంటి కార్యక్రమాలకు కమల్‌హాసన్‌ను ఆహ్వానించాలన్నారు.

"మనం ఏం మాట్లాడాలనేది విజ్ఞానం.. ఎలా మాట్లాడాలనేది ప్రతిభ.. ఎంత మాట్లాడాలనేది స్టేజ్.. ఏం చెప్పాలి, ఏం చెప్పకూడదు అనేది అనుభవం నుంచి నేర్చుకోవాల్సిన పాఠాలు. ఇటీవల ఓ కార్యక్రమంలో నేను చేసిన వ్యాఖ్యలు ఒకింత వివాదానికి దారితీసిన విషయం తెలిసిందే. అందుకే ఈసారి ఆచితూచి మాట్లాడాలనుకుంటున్నా. ఇలాంటి కార్యక్రమాలకు శివకుమార్ లేదా కమల్‌హాసన్ లాంటి వారిని పిలవాల్సింది. ఎందుకంటే వారందరూ ఎంతో మేధావులు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని నన్ను ఆహ్వానించినప్పుడు.. 75 ఏళ్ల వయసులో కూలింగ్ గ్లాసులు పెట్టుకొని స్లో మోషన్‌లో నడిచే నన్నెందుకు పిలిచారా? అని ఆశ్చర్యపోయా'' అంటూ రజనీకాంత్ నవ్వులు పూయించారు.

రామకృష్ణ ఆశ్రమం వల్ల తనకు పుస్తక పఠనం అలవాటుగా మారిందన్నారు. ఇప్పటివరకూ ఎన్నో గొప్ప పుస్తకాలు చదివానని ఆయన చెప్పారు. తనలో స్ఫూర్తినింపిన కొంతమంది రచయితల పేర్లను ఆయన గుర్తు చేసుకున్నారు. జయకంధన్ రచించిన ఓ పుస్తకం గురించి ఆయన మాట్లాడుతూ.. దానిని చదివి తాను కన్నీళ్లు పెట్టుకున్నానన్నారు. స్నేహితులు చెప్పడం వల్ల తాను 'వేల్పారి' పుస్తకాన్ని చదవడం ప్రారంభించానని ఇప్పటికే 25 శాతం పూర్తి చేశానన్నారు. సినిమా నుంచి రిటైర్‌మెంట్ తీసుకున్న తర్వాత ఆ పుస్తకం చదవడం పూర్తిచేస్తానని తెలిపారు. 'వేల్పారి' ఆధారంగా శంకర్ తెరకెక్కించనున్న సినిమా కోసం తాను ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని వెల్లడించారు. ఇక సినిమాల విషయానికి వస్తే.. రజనీకాంత్ ప్రస్తుతం 'కూలీ', 'జైలర్ 2' కోసం వర్క్ చేస్తున్నారు. ఆగస్టు 14న కూలీ విడుదల కానుంది.

# అనసూయ డబ్బులు కొట్టేశారు.. కానీ



సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండేవాళ్లలో యాంకర్ అనసూయ ఒకరు. గ్లామరస్ ఫొటోలు పోస్ట్ చేయడంతో పాటు ట్రెండింగ్ టాపిక్స్‌పై తనదైన శైలిలో స్పందిస్తూ ఉంటుంది. అలాంటిది ఇప్పుడు ఈమె కూడా ఆన్‌లైన్‌లో మోసానికి గురైంది. ఈ మేరకు ఇన్ స్టాలో పోస్ట్ పెట్టింది. తన దగ్గర డబ్బులు తీసుకుని, ఇప్పటికీ సరైన స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేసింది. ఇంతకీ అసలేం జరిగింది?

ప్రస్తుతం ఆన్‌లైన్‌లో అన్ని రకాల వస్తువులు దొరుకుతున్నాయి. మరీ ముఖ్యంగా బట్టల్ని ఎక్కువగా కొనుగోలు చేస్తున్నారు. అనసూయ కూడా ఇలానే నెల క్రితం ట్రపుల్ ఇండియా అనే క్లాతింగ్ వెబ్‌సైట్‌లో కొన్ని దుస్తుల్ని ఆర్డర్ పెట్టింది. ముందే డబ్బులు చెల్లించింది. కానీ ఇప్పటికీ సదరు వస్తువులు రాలేదని, అదే టైంలో రీఫండ్ కూడా రాలేదని చెప్పుకొచ్చింది.

సొంతంగా దుస్తులు అమ్ముతున్నామని చెప్పి అప్పనంగా డబ్బులు కొట్టేస్తున్నారని సదరు క్లాతింగ్ వెబ్‌సైట్‌పై అనసూయ మండిపడింది. ఈమెకే కాదు గత కొన్నాళ్లుగా ఇలాంటి అనుభవాలు చాలామందికి ఎదురవుతున్నాయి. అందుకు తగ్గట్లే సోషల్ మీడియాలోనూ పోస్టులు పెడుతుంటారు. ఇప్పుడు అనసూయ కూడా అదే పనిచేసింది. మరి సదరు క్లాతింగ్ బ్రాండ్ స్పందిస్తుందో లేదో చూడాలి?

ప్రస్తుతం అనసూయ.. రెండు తమిళ సినిమాలు చేస్తున్నట్లు ఉంది. అలానే ఒకటి రెండు తెలుగు రియాలిటీ షోల్లోనూ జడ్జిగా వ్యవహరిస్తోంది. చివరగా 'పుష్ప 2'లో దాక్షాయణిగా కనిపించింది. ఈనెల 24న రిలీజయ్యే 'హరిహర వీరమల్లు' చిత్రంలోనూ అనసూయ నటించింది.

# తెలుగులో 'మై బేబీ' రిలీజ్‌కి రెడీ

**తమిళంలో ఘన విజయం సాధించిన 'డీఎన్‌ఏ' సినిమాని తెలుగులో 'మై బేబీ' పేరుతో విడుదల చేస్తున్నారు. ఈ మేరకు సెన్సార్ కార్యక్రమాలు పూర్తి కాగా.. ఈనెల 18న థియేటర్లలోకి తీసుకురానున్నారు. ప్రేమిస్తే, జర్నీ, షాపింగ్‌మాల్, పిజ్జా లాంటి విజయవంతమైన అనువాద చిత్రాలను తెలుగు ప్రేక్షకులకు అందించిన నిర్మాత సురేశ్ కొండేటి.. ఈ 'మై బేబి'ని తెలుగులో విడుదల చేస్తున్నారు.అధర్వ మురళి, నిమిషా సజయన్ జంటగా నటించిన ఈ క్రైమ్ థ్రిల్లర్ చిత్రానికి నెల్సన్ వెంకటేశన్ దర్శకుడు. 2014లో ఓ సాఫ్ట్‌వేర్ ఆర్కిటెక్ట్ జీవితంలో జరిగిన దుర్ఘటన నేపథ్యంలో ఈ కథ సాగుతుందని, గ్రిప్పింగ్ స్క్రీన్‌ప్లేతో రూపొందిన భావోద్వేగపూరిత కథాంశమిదని మేకర్స్ చెబుతున్నారు. ఎస్.కె.పిక్చర్స్ ద్వారా ఈ సినిమా విడుదల కానుంది.**




# డిటెక్టివ్ ఉజ్వలన్.. మలయాళ మిస్టరీ కామెడీ మూవీ ఎలా ఉందంటే?

**డిటెక్టివ్ స్టోరీలు మీకు ఇష్టమా? ఇప్పటి వరకూ వచ్చినవన్నీ చూసేసి.. కొత్త మూవీ కోసం ఎదురుచూస్తున్నారా? అదీ ఓటీటీలోనే ఉండాలంటారా? వీటన్నింటికీ మీ సమాధానం అవును అయితే.. 'నెట్‌ఫ్లిక్స్' లో స్ట్రీమింగ్ అవుతున్న మలయాళ మూవీ 'డిటెక్టివ్ ఉజ్వలన్' ట్రై చేస్తారా..?**

**పల్లెటూరి నేపథ్యంతో..**

ప్లాచిక్కావు.. కేరళలోని ఓ అందమైన గ్రామం. ప్రశాంత వాతావరణం. క్రైమ్ రేట్ చాలా తక్కువ. చిన్న చిన్న చోరీలు జరిగితే ఆ ఊరి యువకుడు ఉజ్వలన్ (ధ్యాన్ శ్రీనివాసన్) క్షణాల్లో కనిపెట్టేస్తాడు. అలా.. లైబ్రరీ నడిపే అతడు డిటెక్టివ్ ఉజ్వలన్‌గా మంచి పేరు సంపాదించుకుంటాడు. ఎటు చూసినా పచ్చదనమే కనిపించే ఆ గ్రామంలో ఊహించని రీతిలో ఓ రోజు రక్తపాతం కనిపిస్తుంది. ఓ వ్యక్తి హత్యకు గురయ్యాడన్న విషయం తెలిసిన గ్రామ ప్రజలంతా ఉలిక్కిపడతారు. ఆ కేసును ఛేదించేందుకు పోలీసులు.. ఉజ్వలన్ సాయం అడుగుతారు. ఓ బృందంగా పని చేస్తున్న వీరికి.. రోజుల వ్యవధిలోనే మరో హత్య జరగడం సవాలుగా మారుతుంది. దీంతో, సీఐ శంభు మహదేవ్ (సిజు విల్సన్) రంగంలోకి దిగుతాడు. సైకో కిల్లర్‌ను కనిపెట్టే క్రమంలోఉజ్వలన్, పోలీసులు ఎలాంటి సవాళ్లు ఎదుర్కొన్నారు? ఆ కిల్లర్ నేపథ్యమేంటన్నది ఈ సినిమా కథాంశం .

**కామెడీ+ మిస్టరీ**

డిటెక్టివ్ రోల్స్ అనగానే కామెడీతో కూడిన ఇన్వెస్టిగేషన్ గుర్తొస్తుంది. ఆయా పాత్రల వేషధారణ, హావభావాలు సైతం నవ్వులు పూయిస్తాయి. ఆ ఫార్మాట్‌లోనే దర్శకుడు ఇంద్రనీల్ గోపాలకృష్ణన్, రాహుల్ 'డిటెక్టివ్ ఉజ్వలన్' కథను రాసి, తెరకెక్కించారు. హీరో, సీఐ మధ్య ఘర్షణ, ట్విస్టులు ఈ సినిమాని ప్రత్యేకంగా నిలుపుతాయి. చిన్న పాయింట్‌ను సాగదీయడంతో అక్కడక్కడా ఫార్వర్డ్ బటన్‌కు పని చెప్పాల్సిందే. ప్రారంభ సన్నివేశంతోనే హీరో క్యారెక్టరైజేషన్ ఎలా ఉంటుందో అర్థమైపోతుంది. అతడి పెళ్లి సంబంధం గురించి చర్చించే తల్లీదండ్రులు ప్రేక్షకుడికి నవ్వులు పంచుతారు. డిటెక్టివ్‌గా ధ్యాన్ శ్రీనివాసన్ ఎంట్రీ ఆకట్టుకుంటుంది. హాస్య ప్రధానంగానే ప్లాచిక్కావు గ్రామ నేపథ్యాన్ని పరిచయం చేశారు. అక్కడ జరిగిన తొలి హత్య కేసు ఛేదించే క్రమంలో పోలీసులు.. ఉజ్వలన్ సాయం అడగ్గా, కిల్లర్ ఎవరో కనిపెట్టేందుకు అతడు చేసే ప్రయత్నాల్లో కొత్తదనం లేదు. సీఐ శంభు రాకతో కథ సీరియస్ ట్రాక్‌లోకి వెళుతుంది. ఆ నేరాలకు పాల్పడుతోంది సీఐ అని ఉజ్వలన్ గ్రామస్థుల ముందే ఆరోపించడం ద్వితీయార్థంపై ఆసక్తి రేకెత్తిస్తుంది.వరుస హత్యలకు కారకుడు ఉజ్వలన్ తండ్రి నారాయణన్ అని శంభు అనుమానించే కోణంలో సెకండాఫ్ మొదలవుతుంది. ఇలా ఒకరిపై ఒకరు ఘర్షణకు దిగడమే తప్ప.. ఇన్వెస్టిగేషన్‌కు పెద్దగా స్కోప్ లేదు. ఉజ్వలన్ డిటెక్టివ్‌గా ఎందుకు మారాల్సి వచ్చిందన్న ప్రశ్నకు సమాధానమిచ్చేలా తీర్చిదిద్దిన ఫ్లాష్‌బ్యాక్‌లో ఎమోషన్ అంతగా వర్కౌట్ కాలేదు. సైకో కిల్లర్‌ను రివీల్ చేసిన విధానం, ప్రీ క్లైమాక్స్ ట్విస్ట్ థ్రిల్ పంచుతాయి. పరిమిత పాత్రలతో తెరకెక్కిన ఈ సినిమాలో టైటిల్ పాత్ర పోషించిన ధ్యాన్ శ్రీనివాసన్, సీఐగా నటించిన సిజు విల్సన్ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తారు.కుటుంబంతో కలిసి చూడొచ్చా?: కొన్ని హింసాత్మక సన్నివేశాలున్నాయి. అసభ్యకర సంభాషణలు, బోల్డ్ కంటెంట్ లేదు. రన్‌టైమ్: 2 గంటలు. ప్రస్తుతానికి మలయాళంలోనే (ఇంగ్లిష్ సబ్‌టైటిల్స్‌తో) స్ట్రీమింగ్ అవుతోంది.

**చివరిగా: 'డిటెక్టివ్ ఉజ్వలన్'.. ఆఖరిలోనే మెరుపులు!**

**గమనిక: ఈ సమీక్ష సమీక్షకుడి దృష్టి కోణానికి సంబంధించింది. ఇది సమీక్షకుడి వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే!***






# అన్నీ అల్లు అర్జునే.. కెరీర్‌లో తొలిసారి

'పుష్ప 2' సినిమా రిలీజై దాదాపు ఆరేడు నెలలు అయిపోయింది. దీని తర్వాత అల్లు అర్జున్ ఏ సినిమా చేస్తాడా అన్న సస్పెన్స్‌కి కొన్నాళ్ల ముందు తెరదించాడు. తమిళ దర్శకుడు అట్లీతో కలిసి భారీ బడ్జెట్ మూవీ చేయబోతున్నారని ఇదివరకే క్లారిటీ ఇచ్చారు. హీరోయిన్‌గా దీపికా పదుకొణె నటిస్తుందని కూడా ప్రకటించారు. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్‌తో పాటు షూటింగ్ మొదలైందని తెలుస్తోంది. ఇప్పుడు క్రేజీ అప్‌డేట్ ఒకటి వినబడుతోంది.

అల్లు అర్జున్ ఇప్పటివరకు 21 సినిమాలు చేశాడు. కానీ ఎందులోనూ ద్విపాత్రాభినయం చేయలేదు. కానీ అట్లీ సినిమా కోసం మాత్రం ఏకంగా నాలుగు పాత్రలు పోషించనున్నాడట. అవి కూడా తాత, తండ్రి, ఇద్దరు కొడుకులుగా బన్నీనే కనిపించబోతున్నాడని సోషల్ మీడియాలో తెగ మాట్లాడుకుంటున్నారు. ప్రస్తుతానికి ఇది రూమర్ కావొచ్చు. ఒకవేళ ఇదే నిజమైతే మాత్రం బన్నీ ఎలా కనిపిస్తాడా అని ఎగ్జైట్‌మెంట్ గ్యారంటీ.

అట్లీ-బన్నీ సినిమాలో దీపికతోపాటు మృణాల్ ఠాకుర్, జాన్వీ కపూర్, రష్మిక కూడా ఉన్నారని టాక్ వినిపిస్తుంది. అలానే హాలీవుడ్ నటుడు విలన్‌గా కనిపించే అవకాశముందని కొన్ని రోజుల క్రితం గట్టిగా వినిపించింది. ఇలా ఎప్పటికప్పుడు ఏదో గాసిప్ వినిపిస్తూనే ఉంది. అలా ట్రెండ్ అవుతూనే ఉంది. మరి వీటిలో ఎన్ని నిజం ఎన్ని అబద్ధం అనేది కొన్నిరోజులు ఆగితే గానీ క్లారిటీ రాదు. అప్పటివరకు బన్నీ ఫ్యాన్స్ వెయిట్ చేయక తప్పదు.

# 'సూపర్‌మ్యాన్'.. సరికొత్త చిత్రం ఎలా ఉంది?

**సూపర్‌మ్యాన్; నటీనటులు: డేవిడ్ కొరెన్‌స్వెట్, రెచెల్, నికలస్ హోల్ట్ తదితరులు; దర్శకత్వం: జేమ్స్ గన్**

డీసీ యూనివర్స్‌లోని 'సూపర్ మ్యాన్' చిత్రాలకు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. 1948 నుంచి అలరిస్తూ బాక్సాఫీసు వద్ద రికార్డులు సృష్టించిన ఈ ఫ్రాంచైజీలో తాజాగా 'సూపర్‌మ్యాన్' మూవీ వచ్చింది. డీసీ యూనివర్స్‌లోని ఫిల్మ్ సిరీస్‌లకు రీబూట్ వెర్షన్‌గా దీన్ని తీసుకొచ్చారు. మరి ఈ మూవీ ఎలా ఉంది? ఈసారి సూపర్‌మ్యాన్ చేసిన సాహసాలు ఏంటి?




జర్హాన్‌పూర్‌పై బొరేవియా తన సైన్యంతో దాడి చేయడానికి ప్రయత్నం చేయగా, ఆ చర్యను సూపర్ మ్యాన్ (కొరెన్‌స్వెట్) సమర్థంగా అడ్డుకుంటాడు. అయితే, టెక్నాలజీని ఉపయోగించి ప్రయోగాలు చేసే లెక్స్ లూథర్ (నికలస్ హోల్ట్) తయారుచేసిన హ్యామర్ ఆఫ్ బొరేవియా చేతిలో ఓడిపోతాడు. సూపర్‌మ్యాన్ వల్ల ప్రజలకు ఎప్పటికైనా ఆపద ఉంటుందని, అతడిని కచ్చితంగా అడ్డుకోవాలని, అవసరమైతే అంతం చేయాలని ప్రభుత్వ పెద్దలకు చెబుతాడు లెక్స్ లూథర్. సూపర్‌మ్యాన్ పుట్టుపూర్వోత్తరాలను కనిపెట్టి, అతను భూమ్మీదకు రావడానికి గల కారణాలతో కూడిన ఓ వీడియోను విడుదల చేసి ప్రజలు అసహ్యించుకునేలా చేస్తాడు. మరి లెక్స్ లూథర్ చర్యలను అడ్డుకొని, సూపర్‌మ్యాన్ తన విశ్వసనీయతను ఎలా నిరూపించుకున్నాడు? ఈ క్రమంలో అతడికి ఎదురైన సవాళ్లు ఏంటి? వాటిని ఎదుర్కోవడంలో ప్రేమికురాలు లొయిస్ లేన్ (రెచెల్), ఇతర సూపర్ హీరోస్ చేసిన సాయం ఏంటి? తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

**ఎలా ఉందంటే..**

అధికార కాంక్షతో రగిలిపోతూ, ప్రపంచాన్ని తమ గుప్పిట్లో పెట్టుకోవాలని చూసే దుష్టులను శిక్షించే సూపర్ హీరోల కథలు మనకు కొత్తేమీ కాదు. ముఖ్యంగా హాలీవుడ్‌లో ఈ పాత్రలకు ఉన్న క్రేజీ అంతా ఇంతా కాదు. ఒకప్పుడు కామిక్ బుక్స్ రూపంలో అలరించిన ఈ కథలు ఆ తర్వాత సినిమాలు, సీరియల్స్‌గానూ వినోదాన్ని పంచాయి. సుదీర్ఘ విరామం తర్వాత దర్శకుడు జేమ్స్ గన్ 'సూపర్‌మ్యాన్'ను యాక్షన్‌తో పాటు వినోదాన్ని మేళవించి అందించడంలో విజయం సాధించాడు. 'సూపర్‌మ్యాన్'ను ఒకవైపు శక్తిమంతమైన పాత్రగా చూపిస్తూనే సగటు మనిషికి ఉండే భావోద్వేగాలను రంగరించి కథ, కథనాలను నడిపే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో ఆరంభ సన్నివేశాలు నెమ్మదిగా సాగుతాయి. ప్రధాన పాత్రల మధ్య సంఘర్షణ మొదలవడానికి దర్శకుడు కాస్త సమయం తీసుకున్నాడు. లెక్స్ లూథర్ తాను సృష్టించిన పాకెట్ యూనివర్స్‌లో సూపర్‌మ్యాన్‌ను బంధించడంతో కథ కీలక మలుపు తిరుగుతుంది. 'సూపర్‌మ్యాన్'ను కనిపెట్టడానికి అతడి ప్రేయసి లొయిస్ లేన్, జస్టిస్ గ్యాంగ్ సభ్యుడు మిస్టర్ టెర్రిఫిక్ రంగంలో దిగడం, ఈ క్రమంలో వచ్చే యాక్షన్ సీక్వెన్స్ థ్రిల్‌ను పంచుతాయి. ఇక్కడి నుంచి కథ పూర్తిగా యాక్షన్ మోడ్ తీసుకుంటుంది. పాకెట్ యూనివర్స్ నుంచి సూపర్ మ్యాన్ బయటకు వచ్చే సీక్వెన్స్‌లో సూపర్ డాగ్ చేసే విన్యాసాలు చిన్న పిల్లలను అలరిస్తాయి. లూథర్ చర్యలను అడ్డుకునేందుకు సూపర్ మ్యాన్ నేరుగా రంగంలోకి దిగడం, అచ్చం తనలాగే ఉండే మరో వ్యక్తితో పోరాటం చేయడం, ఈ నేపథ్యంలో సాగే యాక్షన్ సీక్వెన్స్ ఆకట్టుకుంటాయి. ఛీకొట్టిన ప్రజలే చివరకు సూపర్‌మ్యాన్‌కు జై కొడతారు.

**ఎవరెలా చేశారంటే..**

సూపర్ మ్యాన్, క్లెంట్ కార్క్... రెండు పాత్రల్లోనూ డేవిడ్ కొరెన్‌స్వెట్ అదరగొట్టాడు. ఒకవైపు హీరోయిజం చూపిస్తూనే, మరోవైపు సగటు మనిషికి ఉండే భావోద్వేగాలను చక్కగా పలికించాడు. రెచెల్ అందం, అభినయంతో ఆకట్టుకుంటుంది. లెక్స్ లూథర్‌గా ప్రతినాయకుడి పాత్రకు నికలస్ న్యాయం చేశాడు. మిగిలిన వాళ్లు తమ పరిధి మేరకు నటించారు. సాంకేతికంగా సినిమా బాగుంది. నిడివి కూడా తక్కువే. వినోదం, యాక్షన్ మేళవించి 'సూపర్‌మ్యాన్'ను తీర్చిదిద్దాలనుకున్న దర్శకుడు జేమ్స్ గన్ ఈ సినిమా విషయంలో చాలా లిబర్టీ తీసుకున్నాడనిపిస్తుంది. ముఖ్యంగా లెక్స్ లూథర్ నేపథ్యాన్ని ఇంకాస్త డీటెలియింగ్‌గా చెబితే బాగుండేది. అలాగే చాలా సన్నివేశాలు లాజిక్‌కు దూరంగా సాగుతాయి.

**కుటుంబంతో చూడొచ్చా:** ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడొచ్చు. తెలుగు ఆడియోలోనూ అందుబాటులో ఉంది. సంభాషణలు బాగున్నాయి.

**బలాలు**

**+ నటీనటులు**

**+ వినోదం, యాక్షన్**

**+ సాంకేతిక బృందం పనితీరు**

**బలహీనతలు**

**- ప్రథమార్ధంలో కొన్ని సన్నివేశాలు**

**చివరిగా: సూపర్‌మ్యాన్.. యాక్షన్ విత్ ఎంటర్‌టైనర్**

**గమనిక: ఈ సమీక్ష సమీక్షకుడి దృష్టి కోణానికి సంబంధించింది. ఇది సమీక్షకుడి వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే!***




# రేపు ఏం జరుగుతుందో తెలియదు : సిరాజ్

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో పోర్చుగల్ ఫుట్ బాల్ ప్లేయర్ డియోగో జోటా మరణించాడు. లార్డ్స్‌లో జరుగుతున్న మూడో టెస్టులో టీమిండియా స్టార్ బౌలర్ మహ్మద్ సిరాజ్ అతనికి నివాళి అర్పించాడు. దీనిపై బీసీసీఐ టీవీతో సిరాజ్ మాట్లాడుతూ..‘గత మ్యాచ్ సమయంలో డియోగో రోడ్డు ప్రమాదంలో మరణించినట్టు తెలిసింది. నేను అది తెలిసి షాక్ గురయ్యా. నేను పోర్చుగల్ అభిమానిని. అక్కడ క్రిస్టియానో రోనాల్డో ఉన్నాడు. నేను కాస్త భావోద్వేగానికి గురయ్యా. అందుకే లార్డ్స్‌లో వికెట్లు తీసిన తర్వాత అతనికి అంకితం ఇచ్చా. జీవితం అంచనాలకు అందనిది. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియదు. చాలా వాటి గురించి ఫైట్ చేస్తాం. కానీ రేపు ఏమవుతుందో తెలియదు. లైఫ్‌కు ఎప్పుడూ గ్యారంటీ ఉండదు.’ అని సిరాజ్ తెలిపాడు. మూడో టెస్టులో సిరాజ్ రెండు వికెట్లు పడగొట్టాడు.




# టీమిండియా ఆలౌట్... మూడో టెస్టులో స్కోర్స్ లెవెల్

టీమిండియా వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న మూడో టెస్ట్ లో కీలక పరిణామం చోటు చేసుకుంది. లార్డ్స్ టెస్ట్ లో టీమిండియా, ఇంగ్లాండ్ జట్ల స్కోర్లు సమం అయ్యాయి. మొదటి ఇన్నింగ్స్ లో ఈ పరిణామం చోటు చేసుకుంది. ఈ మ్యాచ్ లో మొదటి బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ టీం... సరిగ్గా 387 పరుగులకు కుప్పకూలింది. అనంతరం బ్యాటింగ్ కు దిగిన టీమిండియా.... 119.2 ఓవర్లు ఆడింది. ఈ తరుణంలోనే 387 పరుగులు చేసి టీమిండియా కూడా ఆల్ అవుట్ అయింది. ఇంకేముంది రెండు జట్ల స్కోర్లు సమం అయ్యాయి. ఈ రెండు జట్ల మధ్య...స్కోర్లు సమం కావడంతో... ఎవరికీ కూడా ఆదిక్యం రాలేదు. ఇక మూడవరోజు ఇంగ్లాండ్ ఒకే ఒక్క ఓవర్ ఆడింది. ఈ నేపథ్యంలోనే కేవలం రెండు పరుగులు చేసిన ఇంగ్లాండు ఒక వికెట్ కూడా కోల్పోలేదు. అంతలోనే.. మూడవరోజు ఆట ముగిసినట్లు అంపైర్లు ప్రకటించారు. ఇక అంతకుముందు టీమిండియా స్టార్ ఆటగాడు కేఎల్ రాహుల్ సెంచరీ నమోదు చేయగా... రిషబ్ పంత్ 74 పరుగులు చేసి దుమ్ము లేపాడు. చివరలో రవీంద్ర జడేజా 72 పరుగులతో రాణించాడు. ఆ తర్వాత టీమ్ ఇండియా టేలండర్స్... పెద్దగా రాణించకపోవడంతో... 387 పరుగులకే ఆల్ అవుట్ అయింది.









# విదేశీ పర్యటన అంటే విహార యాత్ర కాదు..

**లండన్:** భారత క్రికెటర్ల వెంట కుటుంబ సభ్యుల ప్రయాణాలపై బీసీసీఐ పరిమితులు విధించడాన్ని చీఫ్ కోచ్ గౌతమ్ గంభీర్ సమర్థించాడు. బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో ఆస్ట్రేలియా చేతిలో 13తో భారత్ ఓటమి తర్వాత కుటుంబ సభ్యుల ప్రయాణాల విషయంలో బీసీసీఐ కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. 45 రోజుల కంటే ఎక్కువ ఉండే పర్యటనలో కుటుంబ సభ్యుల బసను గరిష్టంగా రెండు వారాలకు పరిమితం చేసింది. అంతకంటే తక్కువుండే పర్యటనలో ఏడు రోజులకు కుదించింది. ‘‘ఆటగాళ్ల కెరీర్లో కుటుంబం పాత్ర ముఖ్యమైంది. కానీ ఒక విషయాన్ని అర్థం చేసుకోవాలి. విదేశీ పర్యటన అంటే విహార యాత్ర కాదు. ఓ పెద్ద లక్ష్యంతో పర్యటిస్తారు. టీమ్ఇండియా డ్రెస్సింగ్ రూమ్‌లో ఉండేందుకు, దేశం గర్వపడేలా చేసేందుకు చాలా తక్కువ మందికి అవకాశం లభిస్తుంది. ఆటగాళ్ల వెంట కుటుంబ సభ్యులు ఉండకపోవడాన్ని నేను వ్యతిరేకించట్లేదు. వారితో కలిసి ఉండటం ముఖ్యమే. కానీ దేశం గర్వించేలా చేసే పెద్ద బాధ్యత ఉన్నప్పుడు ఆ లక్ష్యానికి కట్టుబడి ఉండాలి’’ అని గంభీర్ వివరించాడు.

# అదే భారత్‌లో జరిగి ఉంటేనా..?: డ్యూక్స్ బంతుల వివాదంపై గావస్కర్

**ఇంగ్లాండ్ - భారత జట్ల మధ్య టెస్టు సిరీస్‌లో ఇప్పుడు బంతులపై చర్చ జరుగుతోంది. డ్యూక్స్ బంతులు త్వరగా తమ ఆకారాన్ని కోల్పోతున్నాయని ఇరుజట్ల ఆటగాళ్లూ గగ్గోలు పెట్టారు. తాజాగా లార్డ్స్ వేదికగా జరుగుతున్న మూడో టెస్టులోనూ ఇదే పరిస్థితి ఎదురైంది. రెండోరోజు కొత్త బంతి కేవలం పది ఓవర్లలోపే ఆకారం మారిపోవడం గమనార్హం. బంతిని మార్చే క్రమంలో అంపైర్లు సరిగ్గా వ్యవహరించలేదని భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్, పేసర్ సిరాజ్ అసహనం వ్యక్తంచేశారు. దీనిపై టీమ్‌ఇండియా క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ఒకవేళ ఇదే పరిస్థితి ఎదురై ఉంటే బ్రిటన్ మీడియా పెద్ద రాద్ధాంతం చేసి ఉండేదని వ్యాఖ్యానించాడు. ఇంగ్లాండ్ మాజీ పేసర్ స్టువర్ట్ బ్రాడ్ కూడా సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నాడు.**


‘‘మార్చిన బంతిని చూస్తే అదేమీ 10 ఓవర్లు ఆడిన బాల్ మాదిరిగా లేదు. 20 ఓవర్ల కంటే ఎక్కువే అయి ఉండొచ్చు. ఒకవేళ ఇదే బంతి మార్పు అంశం భారత్‌లో జరిగిఉంటే.. కనీసం బంతిని మార్చేంత కూడా లేదా అని బ్రిటీష్ మీడియా దీనిపై పెద్ద రాద్ధాంతం చేసేసేది’’ అని గావస్కర్ వ్యాఖ్యానించాడు.

**ఇది ఆమోదయోగ్యం కాదు: బ్రాడ్**

‘‘క్రికెట్ బంతి ఇలా త్వరగా ఆకారం మారిపోవడం ఎప్పటికీ ఆమోదయోగ్యం కాదు. గతంలో లేనివిధంగా ఇప్పుడు ఎక్కువగా ఈ బాల్స్ గురించి మాట్లాడుతున్నామంటే సమస్య ఉన్నట్లేగా. ప్రతి ఇన్నింగ్స్‌లోనూ బంతిని మారుస్తున్నట్లు కనిపిస్తోంది. డ్యూక్స్ బంతుల్లో ప్రాబ్లమ్ ఉంది. త్వరగా సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉంది. బంతి కనీసం 80 ఓవర్ల వరకూ మార్చకుండా ఉండేలా చూడాలి. అంతేకానీ, 10 15 ఓవర్లకే మార్చుకుంటూ పోతే ఎలా?’’ అని స్టువర్ట్ బ్రాడ్ ఎక్స్‌వేదికగా పోస్టు చేశాడు.

**సంస్థ యజమాని ఏమన్నారంటే?**

డ్యూక్స్ బంతుల తయారీ సంస్థ యజమాని దిలీప్ జగోడియా మాత్రం విభిన్నంగా స్పందించారు. ‘క్రికెట్ సూపర్‌స్టార్లకు కాస్త ఓపిక అవసరం. వివాదాస్పదమైన అంశం విషయంలో చర్యలు తీసుకొంటాం. మాది 18వ శతాబ్దం నుంచి వస్తోన్న కంపెనీ. ఎప్పటికప్పుడు మెరుగుపర్చుకుంటూనే వస్తున్నాం. ప్రస్తుతం యూకేలో అసాధారణమైన వేడి వాతావరణం కూడా బంతి ఇలా మారిపోవడానికి కారణమై ఉండొచ్చు. ప్రస్తుతం ఆడుతున్న క్రికెటర్లు బరువైన బ్యాట్‌లను వాడుతున్నారనే విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలి’’ అని వెల్లడించారు.





# వింబుల్డన్ మహిళల సింగిల్స్ విజేత స్వియాటెక్

ప్రతిష్టాత్మక వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీలో సరికొత్త ఛాంపియన్ అవతరించింది. వింబుల్డన్2025 టోర్నీ మహిళల సింగిల్స్ విజేతగా పోలాండ్‌కు చెందిన ఇగా స్వియాటెక్ నిలిచింది. శనివారం జరిగిన ఫైనల్లో అమెరికాకు చెందిన అమందా అనిస్మోవాకను 60, 60 తేడాతో చిత్తుగా ఓడించిన స్వియాటెక్.. తొలి వింబుల్డన్ టైటిల్‌ను సొంతంచేసుకుంది. రెండు సెట్లలోనూ పోలాండ్ భామ జోరు ముందు అమందా నిలవలేకపోయింది. కనీస పోటీ కూడా ఇవ్వలేకపోయింది.